ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 22ND MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE :65 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 22 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 65 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తిరుమలలో పెరిగిన రద్దీ

- వేసవి సెలవులతో భక్తుల రాక
- దర్శనానికి 24గంటలకు పైగా సమయం
- తితిదే ఆధ్వర్యంలో ముందస్తు నియంత్రణ చర్యలు

➢ 2వ పేజిలో..

# సాంకేతిక విప్లవానికి మార్గదర్శి రాజీవ్ గాంధీ

- రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి
- రాజీవ్ గాంధీకి సీఎం ఘన నివాళులు
- మహిళా రిజర్వేషన్లపై కీలక విజ్ఞప్తి



హైదరాబాద్, మే 21 మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, దేశ అభివృద్ధిలో రాజీవ్ గాంధీ చేసిన సేవలను విస్తృతంగా గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ దేశ రాజకీయాల్లో యువ నాయకత్వానికి ప్రతీకగా నిలిచారని ముఖ్యమంత్రి అన్నారు. దేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లడంలో ఆయన ఆలోచనలు ఎంతో దూరదృష్టితో కూడుకున్నవని వివరించారు. ముఖ్యంగా ఇరవై ఒకటో శతాబ్దంలో దేశం సాంకేతిక రంగంలో ముందుకు వెళ్లేలా ఆయన వేసిన పునాదులు నేటికీ దేశ ప్రగతికి ఉపయోగపడుతున్నాయని చెప్పారు. దేశ యువత భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి కంప్యూటర్ సాంకేతికతను ప్రోత్సహించారని కొనియాడారు.

దేశంలో కంప్యూటర్ రంగాన్ని ప్రోత్సహించడం, సమాచార సాంకేతిక విప్లవానికి దారి వేయడం, టెలికాం రంగాన్ని విస్తరించడం వంటి అనేక కీలక నిర్ణయాలు రాజీవ్ గాంధీ పాలనలోనే

➢ మిగతా 2వ పేజిలో..



## కస్టమర్ల హక్కుల రక్షణకు ఆర్బీఐ కీలక నిర్ణయం

- లోన్ వసూళ్ల పేరుతో వేధింపులకు చెక్
- రుణగ్రహీతలకు ఊరట.. బ్యాంకులకు ఆర్బీఐ కఠిన హెచ్చరిక
- మొబైల్ బ్లాక్‌లు, బెదిరింపులపై కొత్త నిబంధనలు

ముంబై, మే 21 రుణ వసూళ్ల పేరుతో కస్టమర్లను వేధిస్తున్న బ్యాంకులు, బ్యాంకేతర ఆర్థిక సంస్థలపై భారతీయ రిజర్వు బ్యాంకు కఠిన వైఖరి అవలంబించింది. రుణాల వసూళ్ల ప్రక్రియలో

➢ మిగతా 2వ పేజిలో..

## రైతు సంక్షేమానికి ప్రత్యేక ప్రశంసలు

- మోదీకి అగ్రికోలా పురస్కారం వరం
- వ్యవసాయ రంగ సేవలకు అంతర్జాతీయ గుర్తింపు
- భారత్‌కు దక్కిన మరో గౌరవం



న్యూఢిల్లీ, మే 21: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ గౌరవం దక్కింది. దేశ ఆహార భద్రత, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ 'అగ్రికోలా' పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు వెల్లడైంది. వ్యవసాయ రంగంలో దీర్ఘకాలిక అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి, ఆహార భద్రతకు సంబంధించిన విధానాల అమలులో మోదీ చూపిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం అందించినట్లు సమాచారం. దేశంలో వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించే దిశగా పలు కార్యక్రమాలు చేపట్టినందుకు అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు లభిస్తున్నాయి. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం

➢ మిగతా 2వ పేజిలో..



## ఎబోలా అలర్ట్‌తో ఢిల్లీ అప్రమత్తం

- విమానాశ్రయంలో ఆరోగ్య హెచ్చరికలు జారీ
- ప్రయాణికులకు ప్రత్యేక సూచనలు విడుదల
- ఆఫ్రికా దేశాలపై పెరిగిన నిఘా

న్యూఢిల్లీ, మే 21 : ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం అప్రమత్తమైంది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వస్తున్న లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణిస్తున్న ప్రయాణికుల కోసం ప్రత్యేక ఆరోగ్య సూచనలు జారీ చేసింది. వ్యాధి లక్షణాలు కనిపించిన వారు వెంటనే విమానాశ్రయంలోని ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం

➢ మిగతా 2వ పేజిలో..

## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

- కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక
- పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు



కాళేశ్వరం,మే21 సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను

➢ మిగతా 2వ పేజిలో..

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం



- రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా
- ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సిఎం గారు
- 23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్,మే21: పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర

➢ మిగతా 2వ పేజిలో..

# కార్మికుల కనీస వేతనాల్లో భారీ పెంపు

- జూన్ ఒకటి నుంచి అమలు
- కోటి మందికిపైగా కార్మికులకు లాభం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మే 21 తెలంగాణ రాష్ట్రంలోని కోటి పదకొండు లక్షల మంది కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్మికుల కనీస వేతనాలను పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. పెంచిన కనీస వేతనాలు జూన్ ఒకటి నుంచి అమలులోకి రానున్నట్లు వెల్లడించారు. కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కార్మిక ఉపాధి శిక్షణ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న అత్యంత కీలక నిర్ణయాల్లో ఇదొకటిగా పేర్కొన్నారు. రాష్ట్రంలోని కార్మికులను నైపుణ్యాల ఆధారంగా నాలుగు విభాగాలుగా వర్గీకరించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. నైపుణ్యం లేని కార్మికులు, అర్ధనైపుణ్యం కలిగిన కార్మికులు, నైపుణ్యం కలిగిన కార్మికులు, అత్యంత నైపుణ్యం కలిగిన కార్మికులు అనే నాలుగు

➢ మిగతా 2వ పేజిలో..

# తిరుమలలో పెరిగిన రద్దీ

- **వేసవి సెలవులతో భక్తుల రాక**
- **దర్శనానికి 24గంటలకు పైగా సమయం**

తిరుమల,మే21 వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో రద్దీ పెరుగుతోంది. శ్రీవారి దర్శనానికి కనీసం 24 గంటలపైగా సమయం పడుతోంది. శ్రీవారి దర్శనానికి గురువారం కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. దీంతో భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్2, నారాయణగిరి షెడ్స్ నిండిపోయి రింగ్ రోడ్డులోని పాచికాల్వ గంగమ్మ ఆలయం వరకు క్యూలైన్లో సుమారు నాలుగు కిలోమీటర్లు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 24 గంటలపైగా సమయం పడుతోందని తితిదే ప్రకటించింది. రద్దీ నేపథ్యంలో సంయమనంతో శ్రీవారిని దర్శించుకోవాలని తితిదే భక్తులకు సూచిస్తోంది. మరోవైపు తితిదే ఆధ్వర్యంలో ముందస్తు నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, అన్నప్రసాద కేంద్రాలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, ఆలయ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేసి, అధికారులు అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. క్యూలైన్‌లో భక్తులకు తాగునీరు, పాలు, అన్న ప్రసాదాలు శ్రీవారి సేవకుల ద్వారా అందిస్తున్నారు. తితిదే యంత్రాంగం సమన్వయంతో భక్తులకు దర్శనం కల్పించేందుకు 24 గంటలూ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పోలీసులు, తితిదే విజిలెన్స్ అధికారులు రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి రద్దీని నియంత్రిస్తున్నారు. రద్దీ నేపథ్యంలో అధికారులు భక్తులను క్యూలైన్లలోకి అనుమతించడం లేదు.

# కస్టమర్ల హక్కుల రక్షణకు ఆర్బీఐ కీలక నిర్ణయం

అనుసరించాల్సిన కొత్త నిబంధనలను ప్రతిపాదిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రుణగ్రహీతల హక్కులకు రక్షణ కల్పించేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించింది. లోన్ చెల్లింపులు ఆలస్యం అయ్యాయని కస్టమర్ల మొబైల్ ఫోన్‌లను పూర్తిగా బ్లాక్ చేయడం, ఫీచర్లు నిలిపివేయడం వంటి చర్యలను బ్యాంకులు చేపట్టరాదని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఫోన్ కొనుగోలుకు ప్రత్యేకంగా రుణం తీసుకున్న సందర్భాల్లో మాత్రమే కొన్ని షరతుల ఆధారంగా పరిమిత చర్యలకు అనుమతి ఉంటుందని తెలిపింది.

అది కూడా బకాయి తొంభై రోజులు దాటిన తర్వాత, ముందుగా నోటీసులు ఇచ్చి స్పందన రాకపోతేనే చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అయినప్పటికీ అత్యవసర సేవలు, వచ్చే కాల్స్, అంతర్జాల సేవలను నిలిపివేయకూడదని ప్రతిపాదించింది. రుణగ్రహీత బకాయి చెల్లించిన వెంటనే గంటలోపు ఫోన్‌పై ఉన్న ఆంక్షలు తొలగించాలని ఆదేశించింది. ఆలస్యం జరిగితే గంటకు రెండువందల యాభై రూపాయల చొప్పున బ్యాంకులు పరిహారం చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

అలాగే రుణ వసూళ్లలో బెదిరింపులు, అసభ్య ప్రవర్తన, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు పూర్తిగా నిషేధించాలని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఉద్యోగులు, రికవరీ ఏజెంట్ల ప్రతి సంభాషణకు రికార్డులు నిర్వహించాలని కూడా సూచించింది. ఈ ప్రతిపాదనలపై ప్రజల అభిప్రాయాలను ఈ నెలాఖరు వరకు స్వీకరించనున్నారు. అనంతరం అక్టోబర్ నుంచి అమల్లోకి తీసుకురావాలని ఆర్బీఐ యోచిస్తోంది. రుణగ్రహీతల భద్రత, గౌరవాన్ని కాపాడేందుకు ఇది కీలక నిర్ణయంగా మారనుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఎబోలా అలర్ట్‌తో ఢిల్లీ అప్రమత్తం

చేసింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆరోగ్య సేవల ప్రధాన విభాగం విడుదల చేసిన మార్గదర్శకాలను ఢిల్లీ విమానాశ్రయ అధికారులు సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ఆధారంగా కాంగో ప్రజాస్వామ్య గణతంత్ర దేశం, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలను అధిక ప్రమాద దేశాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికుల్లో జ్వరం, వాంతులు, తీవ్రమైన నీరసం, విరేచనాలు, తలనొప్పి, కండరాల నొప్పులు, గొంతునొప్పి లేదా అసాధారణ రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే వలస తనిఖీ ప్రక్రియ పూర్తికాకముందే ఆరోగ్య అధికారులను సంప్రదించాలని సూచించారు. ఎబోలా సోకినట్లు అనుమానిస్తున్న వ్యక్తులతో ప్రత్యక్ష సంబంధం ఉన్నవారు కూడా తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

భారత్‌కు వచ్చిన తర్వాత ఇరవై ఒకటి రోజులలోపు ఇలాంటి లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తమ ప్రయాణ వివరాలను కూడా వైద్య సిబ్బందికి వెల్లడించాలని ఆరోగ్య శాఖ తెలిపింది. వైరస్ వ్యాప్తిని ప్రారంభ దశలోనే గుర్తించి అదుపులోకి తీసుకురావడమే ఈ చర్యల ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగో ప్రజాస్వామ్య గణతంత్ర దేశంలో ఎబోలా పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. ఇటీవల అక్కడ ఐదు వందలకు పైగా అనుమానిత కేసులు, వందకుపైగా అనుమానిత మరణాలు నమోదైనట్లు సమాచారం. వైరస్ వ్యాప్తి వేగంగా పెరుగుతుండటంతో పలు దేశాలు అప్రమత్త చర్యలు ప్రారంభించాయి.

ప్రయాణికుల భద్రత దృష్ట్యా అన్ని ఆరోగ్య తనిఖీలకు సహకరించాలని ఢిల్లీ విమానాశ్రయం విజ్ఞప్తి చేసింది. అప్రమత్తత, ముందస్తు జాగ్రత్తల ద్వారానే వైరస్ వ్యాప్తిని అడ్డుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆరోగ్య సవాళ్ల నేపథ్యంలో భారత ఆరోగ్య వ్యవస్థ కూడా జాగ్రత్త చర్యలను మరింత వేగవంతం చేస్తోంది.

# రైతు సంక్షేమానికి ప్రత్యేక ప్రశంసలు




పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని అధికారులు పేర్కొంటున్నారు. వ్యవసాయ ఉత్పత్తి పెంపు, నీటి వనరుల సమర్థ వినియోగం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాల్లో తీసుకున్న నిర్ణయాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ అందించే ఈ గౌరవం వ్యవసాయ రంగంలో విశేష సేవలు అందించిన నాయకులకు ప్రదానం చేస్తారు. ఆహార భద్రత, పేదరిక నిర్మూలన, రైతు సంక్షేమానికి కృషి చేసిన వ్యక్తులను ఈ పురస్కారానికి ఎంపిక చేస్తుంటారు. ఈ పురస్కారం కేవలం ఒక వ్యక్తికి మాత్రమే కాకుండా దేశ ప్రగతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. దేశ వ్యవసాయ రంగం అంతర్జాతీయ వేదికలపై గుర్తింపు పొందుతున్న సంకేతంగా దీనిని విశ్లేషిస్తున్నారు. నూట నలభై కోట్ల మంది భారతీయులకు ఈ గౌరవం గర్వకారణమని రాజకీయ, సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. దేశ వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేందుకు ఇటువంటి గుర్తింపులు ప్రేరణగా నిలుస్తాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కార్మికుల కనీస వేతనాల్లో భారీ పెంపు

జవిభాగాలుగా విభజించి వేతనాలు నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే గతంలో ఉన్న రెండు ప్రాంతాల విధానాన్ని మార్చి ఇప్పుడు మూడు ప్రాంతాలుగా విభజించినట్లు వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని కొత్త వేతన విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నైపుణ్యం లేని కార్మికుల కనీస వేతనం పన్నెండు వేల ఏడు వందల యాభై రూపాయల నుంచి పదహారు వేల రూపాయలకు పెంచినట్లు తెలిపారు. అర్ధనైపుణ్యం కలిగిన కార్మికుల వేతనం పదమూడు వేల ఐదు వందల తొంభై రెండు రూపాయల నుంచి పదిహేడు వేల రూపాయలకు పెరిగిందన్నారు. నైపుణ్యం కలిగిన కార్మికులకు పదెనిమిది వేల ఐదు వందల రూపాయలు, అత్యంత నైపుణ్యం కలిగిన కార్మికులకు ఇరవై వేల రూపాయల వరకు వేతనాలను పెంచినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరలు, ఇంటి అద్దెలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా కోటి పదకొండు లక్షల మంది కార్మికులు నేరుగా లబ్ధి పొందనున్నారని పేర్కొన్నారు. విదేశాలకు వెళ్లే నైపుణ్యం కలిగిన కార్మికులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యంగా గల్ఫ్, పశ్చిమాసియా దేశాలకు వెళ్లే వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కార్మికులు మధ్యవర్తుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే విదేశాల్లో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల పరిహారం అందిస్తున్నామని గుర్తుచేశారు.

# సాంకేతిక విప్లవానికి మార్గదర్శి రాజీవ్ గాంధీ

ప్రారంభమయ్యాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పట్లో కంప్యూటర్లను వ్యతిరేకించిన వారు ఉన్నప్పటికీ, భవిష్యత్తు అవసరాలను అర్థం చేసుకొని దేశాన్ని ఆధునిక ప్రపంచానికి దగ్గర చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. యువతను సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయడమే కాకుండా, దేశ పాలనలో మహిళలకు కూడా కీలక స్థానం కల్పించాలనే ఆలోచన రాజీవ్ గాంధీకి ఉండేదని ముఖ్యమంత్రి తెలిపారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర పెరిగితేనే సమాజం పురోగమిస్తుందని ఆయన నమ్మారని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు.

స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా దేశవ్యాప్తంగా వేలాది మహిళలు రాజకీయాల్లోకి వచ్చారని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మహిళలకు అవకాశాలు కల్పించడంలో రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకంగా నిలిచాయని తెలిపారు. మహిళల భాగస్వామ్యం లేకుండా దేశ పురోగతి సాధ్యం కాదని ఆయన భావించారని అన్నారు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశంపై కూడా ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశానికి సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి బిల్లును మరోసారి ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రిని కోరారు. మహిళలకు మరింత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కాలానుగుణ అవసరమని అభిప్రాయపడ్డారు.

తెలంగాణ రాష్ట్రంతో ఇందిరా గాంధీ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని కూడా రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి తీసుకున్న ఆ నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని వివరించారు. రాజీవ్ గాంధీ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, మహిళా సాధికారత లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం



ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభించారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్థనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి.అన్నదాతలు అడుగడుగడునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి పోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు.

60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండని కెటిఆర్ తన లేఖలో కోరారు.

# జాతీయ రహదారిపై కంటెయినర్‌లో మంటలు

**మంటల ధాటికి 8 కొత్త కార్లు బుగ్గి**

మెదక్,మే21 మెదక్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. తూప్రాన్ సమీపంలో జాతీయ రహదారి ఎన్‌హెచ్-44పై ప్రయాణిస్తున్న కంటైనర్ లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మహారాష్ట్ర వైపు నుంచి హైదరాబాద్‌కు వస్తున్నఈ కంటైనర్ లారీ అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లారీలో కొత్తగా తరలిస్తున్న ఎనిమిది మారుతీ కార్లు ఉన్నాయి. మంటలు ఒక్కసారిగా వ్యాపించి కంటైనర్‌తో పాటు అన్ని కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు ఎగిసిపడటంతో జాతీయ రహదారిపై భయాందోళన వాతావరణం నెలకొంది. స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదం కారణంగారహదారిపై కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భద్రతా చర్యల్లో భాగంగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను పోలీసులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చే విషయం. అయితే కోట్ల రూపాయల ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ లేదా సాంకేతిక లోపం వల్లే ఈ మంటలు చెలరేగి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# పర్యాటక రంగానికి 'డిజిటల్' బూస్ట్

- **ఉత్తమ టూరిజం క్రియేటర్లకు అవార్డులు, ప్రోత్సాహకాలు**
- **'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో మంత్రి జూపల్లి కృష్ణారావు**

హైదరాబాద్,మే21 పర్యాటక రంగం కేవలం విహార యాత్రలకే పరిమితం కాదు.. అది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధికి, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌కు శక్తివంతమైన సాధనం' అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. డిజిటల్ వేదికల ద్వారా తెలంగాణ ప్రకృతి అందాలు, చారిత్రక వైభవం, సంస్కృతి సంపదను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యాచరణను వేగవంతం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా బేగంపేట టూరిజం ఎ÷-లాజాలో నిర్వహించిన 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు ఇచ్చిన సలహాలు సూచనలు స్వీకరించి పర్యాటక రంగాన్ని మరింత మెరుగు పరుస్తామని చెప్పుతునే.. పర్యాటక ప్రమోషన్ తో పాటు ప్రజల్లో ముఖ్యంగా యువతలో సామాజిక స్పృహ కలిగించడానికి కృషి చేయాలని దిశానిర్ధేశర చేశారు. పర్యాటక ప్రాంతాల ప్రోత్సాహంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల బలోపేతానికి, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. 'మన ప్రాంతాలను మనమే చూడకపోతే జీవితం సంపూర్ణం కాదు' అని పేర్కొన్న ఆయన.. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఆర్థిక స్తోమత అడ్డంకి కాదన్నారు. అనవసర ఖర్చులను తగ్గించుకుని కుటుంబంతో కలిసి పర్యాటక ప్రాంతాల్లో గడపడం వల్ల మానసిక ప్రశాంతత, ఆనందం లభిస్తాయని సూచించారు. దేశ, విదేశీ పర్యాటకులతో పాటు స్వరాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణ పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా సందర్శించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

## ఉపాధి హామీ కూలీలను కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి

- ఎండ వేడిని తట్టుకునేందుకు కూలీలకు టవల్స్, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామ శివారు రామస్వామి కుంట చెరువులో పూడికతీత పనులు నిర్వహిస్తున్న కూలీలను గురువారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆత్మీయంగా కలిశారు. వేసవి అధిక ఉష్ణోగ్రతలో వారు చేస్తున్న పనులను పరిశీలించారు. జీవనోపాధి, వేతనాలు, సంరక్షణ చర్యల గురించి మహిళ కూలీలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ఉపాధి హామీ పనులను మధ్యాహ్నం లోపు వీలైనంత త్వరగా ముగించాలని కూలీలకు సూచించారు. అనంతరం 250 మందికి టవల్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా ఎండ వేడికి దాహార్తి తీర్చేందుకు 500 మజ్జిగ పాకెట్లను స్వయంగా కూలీలకు అందజేశారు. అంతేకాకుండా వారితో కలిసి కొద్దిసేపు ఉపాధి హామీ పనులను చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరివేద స్రవంతి- శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య- మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్ యాదవ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు మెరుగు రమేష్ గౌడ్, గౌడ్ సంఘం మాజీ ఉపాధ్యక్షులు బండి మహేష్ గౌడ్, కోల మధుకర్, గోలి ప్రకాష్, తరుణ్, జాహెద్ పాషా, అల్లి గణేష్, కదర్ల శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బసంత్ నగర్ టోల్గేట్ వద్ద రామగుండం కమిషనర్ ఆకస్మిక తనిఖీలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతలను పరిరక్షించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో అర్ధరాత్రి బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను పోలీస్ కమిషనర్ స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.అక్రమ రవాణా,నిషేధిత వస్తువుల తరలింపు, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. పండుగల సమయంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకునేలా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద అంశాలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## ఎద్దు ఏడిసన వ్యవసాయం ...

## రైతు ఎడిసిన రాజ్యం బాగుపడదు ...

- బీజేపీ అంతర్గం మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ ...



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్గం మండలంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి కందుల సంధ్యారాణి ,జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆదేశాల మేరకు అంతర్గం మండల బీజేపీ అధ్యక్షులు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో అంతర్గాం తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుతం మండలంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా కొనుగోలు ప్రక్రియలో అధికారులు, మిల్లర్లు కలిసి రైతులను “బి-కేటగిరి” పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రైతుల ధాన్యానికి తేమ శాతం పేరుతో అనవసర కోతలు విధించడం, “తాలు”, “తరుగు” పేరుతో దోపిడీ చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.అలాగే కొనుగోలు కేంద్రాలలో తగిన టార్పాలిన్లు లేకపోవడంతో వర్షాలు వస్తే ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి కొనసాగితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, బాలసాని సత్యం గౌడ్, తమ్మినవేని మల్లేష్, మాడ ప్రభాకర్ రెడ్డి, మీడివెల్లి అంజి, దుంపేటి రాజు,అయిత నవీన్, గోలివాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధిలో కేకే ఓసి ది కీలకపాత్ర

- కేకే ఓసి గనిలో ముమ్మరంగా సాగిన సమీక్షా సమావేశం.
- మందమర్రి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ.




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 21/ అక్షరం న్యూస్ -:

సింగరేణి అభివృద్ధిలో కే కే ఓ సి ది కీలకపాత్ర అని మందమర్రి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ అన్నారు. మల్టీ డిపార్ట్మెంటల్ సమీక్ష సమావేశంలో భాగంగా గురువారం మందమర్రి ఏరియా పరిధిలోని అత్యంత కీలకమైన కేకే ఓపెన్ కాస్ట్ గని మొదటి, రెండవ, మూడవ షిఫ్ట్ ఉద్యోగులతో ప్రత్యేక మల్టీ డిపార్ట్మెంటల్ సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఇల్లందు క్లబ్ లో జనరల్ మేనేజర్ ఆఫీస్ స్టాఫ్, సివిల్ డిపార్ట్మెంట్ మందమర్రి, జి.ఎం.వి. టి.సి మరియు ఎస్. అండ్ పి.సి విభాగాలకు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మార్గదర్శకత్వంలో అధికారులు హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మందమర్రి ఏరియా ప్రగతిలో కెకె ఓపెన్ కాస్ట్ గని అత్యంత వ్యూహాత్మకమైన మరియు కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు. భారీ యంత్రాల సహాయంతో తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తిని సాధిస్తూ, ఏరియాకు ప్రధాన ఆర్థిక వనరుగా నిలిచిందని కొనియాడారు. భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ఓవర్ బర్డెన్ తొలగింపు మరియు బొగ్గు వెలికితీతలో కెకె ఓసి ఉద్యోగుల శ్రమ అమోఘమైనదని, రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించి ఏరియా ప్రగతిలో ఈ గని అగ్రగామిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ విస్తృత స్థాయి సమావేశాలలో కంపెనీ నిర్దేశించుకున్న ఉత్పత్తి మరియు ఉత్పాదకత లక్ష్యాల సాధనపై సుదీర్ఘంగా చర్చించారు. ఓపెన్ కాస్ట్ గనులలో అత్యాధునిక భారీ యంత్రాల సరైన వినియోగం, ఉత్పాదకత పెంపుదల, సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కొరకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు ఆర్థిక (ఫైనాన్స్) సంబంధిత విషయాలను అధికారులు ఉద్యోగులకు వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, రాబోయే రోజుల్లో ఎదుర్కోబోయే సవాళ్లు మరియు వాటిని అధిగమించి నిర్దేశిత లక్ష్యాలను ఎలా చేరుకోవాలో చర్చించారు. గని ఉద్యోగులు యాజమాన్యం సూచించిన సలహాలు, సూచనలను నిరంతరం పాటించడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతను మరింత పెంచవచ్చని అధికారులు పేర్కొన్నారు.

సింగరేణి సంస్థ తమ గనుల నుండి వెలికితీసే బొగ్గు నాణ్యతను మరింత మెరుగుపరచడానికి సమగ్ర నాణ్యతా నియంత్రణ చర్యలను చేపట్టి వినియోగదారులకు అత్యుత్తమ శ్రేణి బొగ్గును అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. బొగ్గును వెలికితీసే క్రమంలో దానితో పాటు రాయి, మట్టి కలవకుండా తగిన జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు. కెకె ఓసి నుండి వెలువడే బొగ్గు నాణ్యతకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, దానిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కార్మికులందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టూ జి.ఎం జి.ఎల్ ప్రసాద్, కెకె ఓసి ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ ఎం. కుమారస్వామి, ఇంచార్జి ప్రాజెక్ట్ ఆఫీసర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకట వంశీధర్, ఏ.జి.ఎం, ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డి.జి.ఎం పర్సనల్ సి. హెచ్. అశోక్, డి.జి.ఎం ఐ.ఈ.డి కిరణ్ కుమార్, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్, కేకే ఓసి గని మేనేజర్ రామరాజు, ఐ.ఈ.డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్, సంక్షేమ అధికారి సందీప్, కెకె ఓసి గని అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్య రాణి కి ఘన సన్మానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లింగాపూర్ గ్రామానికి చెందిన కందుల సంధ్య రాణి ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలిగా నియమితులు కావడంతో రామగుండం పారిశ్రామిక ప్రాంత పెరిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు. నాయకులు మాట్లాడుతూకందుల సంధ్య రాణి ప్రజాభిమానంతో ఎంపీటీసీగా, ఎంపీపీగా, రెండుసార్లు జెడ్పీటీసీగా విజయం సాధించి ప్రజలకు విశేష సేవలు అందించారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, బీసీ వర్గాల అభ్యున్నతిలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆమె చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. ఆమె సేవలను గుర్తించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించడం ఆనందదాయకమని పేర్కొన్నారు.సంధ్య రాణి పెరిక కుల బంధువులకు ఇంటి ఆడబిడ్డలా అండగా నిలుస్తూ, బీసీల ఐక్యత మరియు సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా పెరిక సంఘం ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామంలోని ఆమె నివాసంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.సంధ్య రాణి భవిష్యత్తులో కూడా బీసీ వర్గాల అభివృద్ధికి, సమాజ సేవకు మరింత కృషి చేయాలని సంఘ నాయకులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు దుండే మల్లేశం గారు, అసోసియేట్ అధ్యక్షులు గోవిందుల ఆనంద్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు పోతరాజుల అంజయ్య , ఆర్థిక కార్యదర్శి కందుల సత్యనారాయణ , కనకరాజు , మద్ది కుమార్ , ఆకుల సత్యనారాయణ , మీస వికాస్ , కందుల సతీష్, బోడకుంట రవీందర్, అలిశెట్టి సుమన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## భారత ఆధునికతకు మార్గదర్శి, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారికి ఘన నివాళులు...



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం జీఎం కాలనీ మూలమలుపు వద్దనున్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రాజీవ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ మహంకాళి స్వామి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మేయర్ మహంకాళి స్వామి రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను, సాంకేతిక విప్లవానికి ఆయన వేసిన బాటను స్మరించుకున్నారు.దేశ యువతకు కొత్త దిశానిర్దేశం చేసిన దూరదృష్టి నాయకుడిగా రాజీవ్ గాంధీ ని కొనియాడుతూ, భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక యుగంలోకి తీసుకెళ్లిన మహానేతగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి,డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య,కార్పొరేటర్లు ధూళికట్ట సతీష్, మాటూరి సత్య ప్రసాద్, నాయకులు గడ్డం శ్రీనివాస్,గంగ శ్రీనివాస్, బెంద్రం రాజిరెడ్డి, గట్ల రమేష్కల్వల రంజిత్, ఈదునూరి హరిప్రసాద్, ఓదెలు యాదవ్,బాలరాజ్ కుమార్, అనుమ సత్యనారాయణ, కనుకుంట్ల అశోక్, శరత్, లతో పాటు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ గారికి ఘన నివాళులు అర్పించారు.

## గంజాయి తాగి దొరికిన నలుగురు నిందితులు.

- 15 రోజుల పాటు పునరావాస కేంద్రానికి తరలింపు.
- పట్టణ ఎస్.ఐ గోపతి నరేష్



మంచిర్యాల జిల్లా/ ?మందమర్రి/ మే 21/అక్షరం న్యూస్ -:

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తూ నలుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. మందమర్రి సబ్ ఇన్‌స్పెక్టర్ గోపతి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం ఎస్ఐ తన సిబ్బందితో కలిసి పట్టణంలో సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా, నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులను చూడగానే వారు అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది వారిని వెంటాడి చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టుబడిన వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి తమదైన శైలిలో విచారించగా, తామంతా గంజాయి సేవించినట్లు వారు అంగీకరించారు. దీంతో తక్షణమే ఘటనా స్థలంలో పంచనామా నిర్వహించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం నిందితులు గంజాయి సేవించారో లేదో నిర్ధారించుకోవడానికి వారిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. ఈ పరీక్షల్లో వారు గంజాయి సేవించినట్లు (పాజిటివ్ అని) వైద్యులు ధృవీకరించారు. వైద్య పరీక్షల అనంతరం నిందితులను వెంటనే స్థానిక న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి, ఆ నలుగురు నిందితులను 15 రోజుల పాటు డీ-అడిక్షన్ (పునరావాస) కేంద్రానికి తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి గంజాయి సేవించిన వారిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మందమర్రి ఎస్ఐ నరేష్ ని సిబ్బంది మహేష్, చైతన్యలను పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ గోపతి నరేష్ హెచ్చరించారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేత

- దాతృత్వం చాటుకున్న ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 21/ అక్షరం న్యూస్ –:
ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆకునూరి సరిత 5 వ వర్ధంతి సందర్భంగా మందమర్రి 3వ జోన్ లో నివసిస్తున్న నిరుపేద కుటుంబమైన ఎడ్ల రాజు, యాపల్ ప్రాంతం లో నివసిస్తున్న సుబ్బారావు కుటుంబాలకు నిత్యవసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన ఆకునూరి నందుకి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎం.డి జావిద్ పాషా, శ్రీనివాస్, దిలీప్, నందిపాట రవి , శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ లో రాజీవ్ గాంధీ వర్ధంతి

- రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం.
- మాజీ ఉప సర్పంచ్ కొలుగూరి రాజు..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 21/అక్షరం న్యూస్–:
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో గురువారం అంబేద్కర్ కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు మాట్లాడుతూ దేశ యువతకు 18 ఏళ్లకే ఓటుహక్కు కల్పించిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి సాంకేతిక విప్లవానికి నాంది పలికారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారుకార్యక్రమంలో మాడుగుల కొమురయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, మంగ రామచంద్ర్, పిడిశెట్టి కనకయ్య, పోగుల శ్రీకాంత్, గజ్జల సురేష్, గోనెల సంపత్, డబ్బా శంకర్, మాడుగుల చింటూ, గట్టు ప్రభాకర్, మాడుగుల ప్రభాకర్, సతీష్,కాంగ్రెస్ నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణనంది పురస్కార గ్రహీత మందాను సత్కరించిన ఆకుల గాంధీ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరం న్యూస్)
ఖమ్మం నగర వాస్తవ్యులు, ప్రముఖ సామాజిక సేవకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, పాత్రికేయులు మందా వెంకటేశ్వర్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి స్వర్ణనంది పురస్కారం అందించి గౌరవించింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ ప్రాంగణంలో వెంకటేశ్వర్లు– సుశీల దంపతులను పలువురు ప్రముఖులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అతిథిగా హాజరై వెంకటేశ్వర్లు–సుశీల దంపతులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను ప్రదానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వెంకటేశ్వర్లు సన్నిహితులు పెళ్లూరి విజయ్ కుమార్,కత్తి నెహ్రూ,పమ్మి రవి,ఫాగి వెంకన్న,పద్మాచారి తదితరులు నిర్వహించగా, వివిధ ప్రజా సంఘాల నాయకులు,తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు, గాయకులు పాల్గొన్నారు.




# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 21/ అక్షరం న్యూస్ –:
భారతరత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని గురువారం మందమర్రి పట్టణంలోని బి.1 క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి ఆకారం రమేష్, సీనియర్ నాయకులు, సొత్కు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్, సంగీ సంతోష్ లు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత దేశం కోసం, ప్రజల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, యువతకు ఆదర్శంగా ఆనాడు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. పేర్కొన్నారు. భారత దేశం ప్రజలకోసం ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానికే చెందుతుందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం మళ్ళీ భారతదేశంలో రావాలి అంటే యువకులు రాహుల్ గాంధీ ప్రధాని కావాలి దేశంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన, ప్రజల సంక్షేమం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నాయకత్వంలో దాదాపుగా 700 వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజక వర్గంలో, రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకొని వచ్చే విధంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున సంక్షేమ పథకాలు ప్రజలలో వివరించి ప్రజలను చైతన్య పరచి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సట్ల రవీందర్, మంకు రమేష్, నెరువట్ల శ్రీనివాస్, ఎర్ర రాజు, అందుగుల లక్ష్మణ్, ఆడెపు వేణు, పట్టణ ఉపాధ్యక్షులు రాచర్ల గణేష్, ఎండీ జమీల్, బేర వేణుగోపాల్, గోపిశెట్టి వీరన్న, బండి శంకర్, ప్రధాన కార్యదర్శులు, వనం నర్సయ్య, సదానందం, వెంకటాద్రి, కార్యదర్శులు, కత్తి రమేష్, వేముల శ్రీనివాస్, బత్తుల సతీష్, కుండే రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు, మొగిలి రమేష్, మహిళా నాయకురాలు గడ్డం రజిని, బత్తుల సరిత, రాధిక, కవిత యూత్ మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, వడ్లూరి సునీల్, పానుగంటి లక్ష్మణ్, రాజేష్, సాత్విక్, అయాన్, మైనార్టీ నాయకులు ఎండీ షరీఫ్, యాకుబ్, మతిన్, జాఫర్, జుబేర్, మీడియా కమ్యూనికేషన్, సోషల్ మీడియా ఇంచార్జీలు చిప్పకుర్తి శశిధర్, ముదారపు శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గంగారం మండలం మర్రిగూడెం లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

## గారి వర్ధంతి సందర్బంగా వారికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



మహబూబాబాద్ జిల్లా /గంగారం/ మే21(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ గురువారం రోజున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఒస్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారిలి ఆదేశాల మేరకు.. మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు గారి ఆధ్వర్యంలో లిఆధునిక భారతానికి పునాధులు వేసి, అణగారిన బతుకుల్లో వెలుగు నింపి, ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని ఘనంగా మర్రిగూడెంలో జరుపుకున్నారు మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు మాట్లాడుతూ.. మన భారత దేశ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడు అయినా ఆరవ ప్రధాన మంత్రి మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖను ప్రవేశపెట్టిననేత, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ దేశంలో స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేయడానికి పంచాయితీ రాజ్ వ్యవస్థకు చట్టబద్దత కల్పించారు. కంప్యూటర్ మరియు టెలికాం విప్లం భారతదేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (×) మరియు టెలికాం విప్లవానికి ఆయనే పునాది వేశారు. గ్రామీణ ప్రాంతాలకు సీతం టెలిఫోన్ సేవలు ( యస్ టిడి పిసి ఒ )విస్తరించారు. 1989లో రాజ్యాంగ సవరణ చేసి ఓటు హక్కు పొందే వయస్సును 21 సంవత్సరాలనుండి 18 స ం వ త్స రా ల క ు తగ్గించారు. శాంతి ఒప్పంధాలు ఈశాన్య రాష్టాల్లో శాంతిని పు న రు ద్ద రి ం చ డా ని కి అసోం ఒప్పందం, మీజో ఒప్పందం వంటి కీలకమైన శాంతి ఒప్పంధాలపై సంతకం చేశారు. ఆయన కుటుంబ నేపథ్యం భారతదేశపు మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్లల్ నెహ్రూ మనుమడు, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పెద్ద కుమారుడు, ప్రస్తుత పార్లమెంట్ ప్రతిపక్షం నాయకులు రాహుల్ గాంధీ నాన్నగారు 1984 అక్టోబర్ లో తల్లి ఇందిరా గాంధీ హత్యకు గురికావడంతో తల్లికి అండగా అనూహ్య పరిస్థితుల్లో అయన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఆ తరువాత భారతదేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. చివరిగా తమిళనాడులోని శ్రీ పెరంబుదూర్ లో 1991 మే 21 జరిగిన ప్రచార సభలో ఎల్,టి,టి,ఇ (ఙుజు ) ఉగ్రవాదుల ఆత్మహుతి దాడిలో రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారు. భారతదేశ సాంకేతిక పురోగతికి మరియు ఆధునికరణకు రాజీవ్ గాంధీ అందించిన సేవలను గంగారం మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మద్దెల సాంబయ్య, మర్రిగూడెం సర్పంచ్ మేడ స్వరూప సారయ్య, ఉప సర్పంచ్ సువర్ణపాక దీపక్, వార్డు నంబర్ లు కిరణ్మయి దీనెష్, మద్దెల లక్ష్మి సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపెల్లి తనీషా, సువర్ణపాక సమ్మరావు, సువర్ణపాక లక్ష్మీనర్సు, బొల్లెపెల్లి నాగేశ్వరావు, మహమ్మద్ హైమద్, సువర్ణపాక సురేందర్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే21(అక్షరం న్యూస్ ) కొత్తగూడ మండలం లోని భారతదేశ సాంకేతిక విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి (ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం) సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలో ఘన నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించిన గొప్ప దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో నేడు మనం చూస్తున్న ఐటీ, టెలికాం విప్లవానికి ఆయనే పునాది వేశారని గుర్తుచేశారు యువతకు పెద్దపీట: దేశ రాజకీయాల్లో యువత పాత్ర కీలకమని భావించి, ఓటు హక్కు వయోపరిమితిని 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీదేనని వజ్జ సారయ్య పేర్కొన్నారుపంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు అధికారాలను బదిలీ చేసి, గ్రామ స్వరాజ్యానికి నిజమైన అర్థం ఇచ్చిన మహోన్నతుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు ఉగ్రవాద వ్యతిరేక ప్రతిజ్ఞ: దేశ ఐక్యత, సమగ్రత కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరుడు రాజీవ్ గాంధీ అని, ఆయన వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉగ్రవాద వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు
?రాజీవ్ గాంధీ చూపిన బాటలో నడుస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సంక్షేమానికి ప్రతి ఒక్క కార్యకర్త కట్టుబడి ఉండాలని వజ్జ సారయ్య పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి జిల్లా నాయకులు బానోత్ రూపుసింగ్, వీరనేని వెంకటేశ్వర్లు,మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య,బ్లాక్ జనరల్ సెక్రటరీ కాయితోజు ఉపేంద్ర చారి,×చీఖూ అధ్యక్షులు నామోజు కృష్ణ, చారి,జిల్లా నాయకులు నోముల ప్రశాంత్,యూత్ మాజీ అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి,యూత్ మండల అధ్యక్షులు చొప్పరి కుమార్,నాయకులు డా “దేవర శ్యామ్ సుందర్, వెలుదండి వేణు, చెన్నూరి మహేందర్, రవి సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్,యూత్ సోషల్ మీడియా భూక్యా రాజు, సోలం వెంకన్న, యాదగిరి కిరణ్,కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 23వ డివిజన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం

- డివిజన్ కమిటీ నియామకం..
- రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దాం..
- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పిలుపు..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21( అక్షరం న్యూస్)
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు డివిజన్ కమిటీలను ఎన్నుకునే దానిలో భాగంగా 23వ డివిజన్ నందు ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ , కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను , ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమం,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ , పార్టీ పటిష్ట నిర్మాణం కొరకు కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని,కమిటీ సభ్యులు క్రమశిక్షణతో మెలుగుతూ పార్టీ పురోభివృద్ధికి కృషి చేయాలని ఆయన వారికి సూచించారు . ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, 28వ డివిజన్ కార్పొరేటర్ శ్రీలక్ష్మీ,25వ డివిజన్ కార్పొరేటర్ కే కే, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల మురళి,చింతలపూడి రాజశేఖర్,బత్తుల వీరయ్య మరియు 23వ డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యసమరయోధుని పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మల్లిబాబు యాదవ్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరం న్యూస్)

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన దేశ స్వాతంత్ర సమరయోధులు బైరెడ్డి నారాయణరెడ్డి (98) వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించారు. వారి పార్థివ దేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, ఏపూరి మహేందర్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. వారు చేసిన త్యాగాలను, స్మృతులను గుర్తు చేసుకుంటూ ఈ దేశం ఒక స్వాతంత్ర సమరయోధుని కోల్పోయిందని, విచారం వ్యక్తం చేశారు. వారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి శివయ్య ఎడ్లపల్లి శేషగిరిరావు, రాయల ఉపేందర్, కోటి, కొత్త లింగాల గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ నెరవేరుస్తున్నతల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి



సర్పంచ్, ఉప సర్పంచ్లకు ప్రజల నుండి అభినందనలు వెలువ..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 తల్లాడ (అక్షరం న్యూస్)

ఎన్నికల ముందు తల్లాడలో కోతులను పట్టిస్తానని హామీ ఇచ్చి సర్పంచ్ అయినా పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి ) ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి ఇచ్చిన హామీ మేరకు గురువారం నుండి తల్లాడలో కోతులను పట్టించే కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా నాగేశ్వ రరావు మాట్లాడుతూ కోతులను పట్టించి అటవీ ప్రాంతంలో వదిలేస్తున్నట్లు తెలిపారు, దగ్గర్లో వదిలితే మళ్ళీ గ్రామంలోకి వచ్చే అవకాశం ఉన్నందున వెయ్య ప్రయాసల కూర్చి అటవీ ప్రాంతంలో వదులుతున్నామన్నారు, ఈ విషయం తెలుసుకున్న మేజర్ గ్రామంలో పంచాయతీ ప్రజలు సర్పంచ్, ఉప సర్పంచ్ కు అభినందించారు.

## ఎల్కతుర్తి లో రాజీవ్ గాంధీ వర్ధంతి



హనుమకొండ జిల్లా/ఎల్కతుర్తి/భీమదేవరపల్లి/ మే 21/అక్షరం న్యూస్-:

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో దేశాన్ని ఆధునికీకరణ దిశగా నడిపించడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని, నిరుద్యోగం, ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు, యువత, కార్మిక వర్గాల సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రజలే సరైన తీర్పు ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం...

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభం..
- అటవీ - రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు..
- ధరణి సమస్యల పరిష్కారానికి భూ భారతి ద్వారా రీ సర్వే..
- సత్తుపల్లిలో రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యల అంశాలపై నిర్వహించిన సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరం న్యూస్)

సత్తుపల్లి: ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

గురువారం సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డెన్స్‌లో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలా లకు సంబంధించి రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యల అంశాలపై నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గురుకులాల్లో డైట్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీల పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా, సంక్షేమాన్ని ఆపకుండా రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, త్వరలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని పేర్కొన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు 1.25 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని, జూన్ నాటికి మరో లక్ష ఇండ్లు పూర్తవుతాయని తెలిపారు. జూన్ 2న ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఇల్లు నిర్మించుకుంటున్న పేదల ఖాతాల్లో నేరుగా ఐదు లక్షల రూపాయల సహాయం జమ చేస్తున్నామని, ప్రతి సోమవారం నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.



పాలేరు ప్రజాదర్బార్‌లో వచ్చిన 22 వేల దరఖాస్తుల్లో 9,500 దరఖాస్తులు గృహాలకు సంబంధించినవేనని చెప్పారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. అటవీ-రెవెన్యూ సరిహద్దు వివాదాలు, రెవెన్యూ శాఖలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ధరణి కారణంగా ఏర్పడిన భూములకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. బేతుపల్లి, నారాయణపురం పరిసర గ్రామాల్లోని భూములను అధికారులు సర్వే చేసి, పొజిషన్‌లో ఉన్న అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని ఆదేశించారు. రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, వెంకటగిరి, తదితర గ్రామాల్లో ఉన్న అటవీ-రెవెన్యూ సరిహద్దు వివాదాలను వర్షాకాలం లోపు జాయింట్ సర్వే ద్వారా పరిష్కరించాలని సూచించారు. ఇసుక, మట్టి వంటి చిన్న చిన్న కారణాలతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఇబ్బందు లకు గురిచేయవద్దని అధికారులను ఆదేశించారు. ముల్కపల్లిలో కొత్త ఇసుక రీచ్ మంజూరు చేశామని, అక్కడి నుంచి నాణ్యమైన ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, న్యాయబద్ధమైన ప్రతి సమస్య పరిష్కారం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలిసత్తుపల్లి పరిధిలోని రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యలపై సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాలేరు నియోజకవర్గ ప్రజా దర్బార్ కార్యక్రమంలో 22 వేల దరఖాస్తులు అందాయని, వాటిలో 14 వేల దరఖాస్తుల విచారణ పూర్తయిందన్నారు. ప్రతి దరఖాస్తును అర్హత ఆధారంగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలు రీ సర్వే ద్వారా పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. తిరుమలాయపాలెం మండలంలో రీ సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూలి గత ప్రభుత్వ హయాంలో గ్రామాలకు కనీస స్థాయిలో కూడా ఇండ్లు మంజూరు కాలేదన్నారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కూడా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌళిక వసతులకు ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే కల్పించామని తెలిపారు. మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, వాటిలో 1,500 ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించామని, రాష్ట్రం లోనే ఇందిరమ్మ పథకం అమలులో సత్తుపల్లి నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. జూన్ 2 నుంచి ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమవుతుందని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న 18 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాలుగా మార్చి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం అనుమతించా లని మంత్రిని కోరారు. అటవీ శాఖ అధికారులు చిన్న, చిన్న అంశాలకు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ విధానం మారాలని అన్నారు. చంద్రాయపాలెం, బుగ్గపాడు, రామచంద్రపురం, ఏరుగట్ల గ్రామాలలో అటవీ-రెవెన్యూ శాఖలు సంయుక్త సర్వే నిర్వహించి రైతులకు పట్టాలు అందించాలని, నారాయణపురం గ్రామంలోని ఆర్ఎస్ఆర్ సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూలి గత ప్రభుత్వాల వల్ల ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం "భూ భారతి" పోర్టల్‌ను ప్రవేశపెట్టిందన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి లైసెన్సులు మంజూరు చేసినట్లు చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో ఉన్న రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గతంలో పట్టా ఉండి ప్రస్తుతం పట్టాలు లేని రైతులకు వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్, సత్తుపల్లి ఎఫ్.డి.ఓ. స్నేహలత, సత్తుపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా బేగం, ఏఎంసి లు నీరజా ప్రభాకర్, ఆనంద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రహదారులపై బైక్ స్టంట్లు చెస్తున్న యువకులను అరెస్ట్ చేసిన కూసుమంచి పోలీసులు..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరం న్యూస్)

సోషల్ మీడియాలో లైకులు, రీల్స్ కోసం అత్యుత్సాహం ప్రదర్శిస్తూ...బహిరంగ రహదారులపై ప్రాణాపాయం కలిగించే విధంగా బైక్ స్టంట్లు చేస్తూ..., మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న ఇద్దరు యువకులను ఖమ్మం టాస్క్ ఫోర్స్, కూసుమంచి ఎస్సై నాగరాజు అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. ఇటీవల కాలంలో ఖమ్మం నగరంతో పాటు, పరిసర ప్రాంతాల్లోని జాతీయ రహదారులపై ప్రమాదకర విన్యాసాలు చేసి ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్న కుసుమంచి మండలం, పరికసింగారం గ్రామానికి చెందిన మాదవరుపు శివ రామకృష్ణ, (20 సం) కోక్య తండా కు చెందిన బానోత్ జశ్వంత్ (18సం)ను గురువారం



కూసుమంచి పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ సోషల్ మీడియా బృందం నిశితంగా పరిశీలిస్తుందని, ఈ తరహా చర్యలకు పాల్పడే వారిపై పోలీసులు మోటారు వాహన చట్టం, పబ్లిక్ న్యూసెన్స్ కింద కఠిన సెక్షన్లతో కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. బహిరంగ రోడ్లపై బైక్ విన్యాసాలు చేయడం చట్టరీత్యా నేరమని, విన్యాసాలు స్టంట్లు చేసే యువకుల ప్రాణాల మీదికి తేవడమే కాకుండా, రోడ్డుపై వెళ్లే పాదచారులకు, ఇతర వాహనదారులకు తీవ్ర ప్రమాదకరంగా మారుతున్నరాని అన్నారు. ప్రదానంగా తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు బైక్‌లు ఇవ్వకూడదని, అదేవిధంగా పిల్లల రోజువారి కార్యకలాపాలను నిశితంగా గమనిస్తూ ఉండాలని, చట్టవరుద్ధమైన ప్రాణాపాయం కలిగించే ఇలాంటి పనులకు దూరం ఉండేలా కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. అలాగే యువత ఇలాంటి సాహసాలకు పోయి ప్రాణాలను పోగొట్టుకోవద్దని సూచించారు. ప్రజల భద్రతకు భంగం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే, స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మోటారు వాహన చట్టం ప్రకారం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, రేసింగ్ చేస్తే జైలు శిక్ష, భారీ జరిమానాలు పడే అవకాశం ఉందన్నారు.

## రైతులందరికీ విజ్ఞప్తి పంట వ్యర్థాలను కాల్చకండి

- **చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**

చొప్పదండి /కరీంనగర్, మే 21 (అక్షరం న్యూస్ )




పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పొగ మరియు విషవాయులు గాలిలో కలిసి ఆక్సిడెంట్స్ అయ్యే ప్రమాదాలు ఉన్నాయని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణానికి నెల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని,నెలలోని ముఖ్యమైన సూక్ష్మ జీవులు పోషకాలు కాలిపోయి భూసారం తగ్గిపోతుందని,ప్రత్యామ్నాయ మార్గాలను,పంటవ్యర్థాలను రోటవేటర్తో కలియదున్ని డీకంపోజర్లు చల్లడం ద్వారా ఒక ఎకరాకి 300 రూపాయల ఖర్చుతో సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చని మహేష్ అన్నారు.

## పురపాలక సంఘ పరిధిలో కిశోర్ ఆరోగ్య శిబిరం ..

- **పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలి ..**
- **ఎమ్మెల్యే రాందాస్ నాయక్**




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 వైరా ( అక్షరం న్యూస్)

వైరా పురపాలక సంఘ పరిధిలో మెప్మా మరియు ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యములో కిశోర బాలికలకు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కిశోర బాలికలకు ఇటువంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వారికి ఈ వయసులో రక్తహీనత (అనేమియా ) నివారణకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడాలని, బాలికలు విధిగా పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం ఉండాలని తెలిపారు. ఛైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ బాలికలకు ఆరోగ్య పరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. 15-18 సంవత్సరాలు ఉన్న కిషోర బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి టాబ్లెట్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా మురళీకృష్ణ,మెప్మా పి.డి. నళిని పద్మావతి పురపాలక వైస్ ఛైర్మన్ కట్ల సంతోష్ మెప్మా టీ ఏం సి బండారుపల్లి వెంకటేశ్వర్లు , డాక్టర్స్ శ్రీ హర్ష , అక్షిత మెప్మా ఆర్.పి.లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌండ్ల పాలెం బడిబాట పట్టిన.. ఎంఈ ఓ. చావా శ్రీనివాసరావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 వైరా (అక్షరం న్యూస్)

వైరా:మండలం లోని సిరిపురం (కె జి) గ్రామ పంచాయతీ పరిధిలోని గౌండ్లపాలెం ప్రాథమిక పాఠశాల కొన్నేళ్లుగా మూత పడింది. మండల విద్యాశాఖాధికారి గా బాధ్యతలు చేపట్టిన చావా శ్రీనివాసరావు పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు పట్టుదలతో కృషి చేస్తున్నారు. గురువారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు డి సత్యనారాయణ తో కలిసి గ్రామం లో ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లల ను ప్రాథమిక పాఠశాల కు పంపించాలని తల్లిదండ్రులను చైతన్య పరిచారు. పాఠశాలకు డిప్యూటేషన్ పై కేటాయించబడిన ఉపాధ్యాయులు బి నాగరాజు, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ బూరుగు యేసు కృప,అంగన్వాడీ టీచర్ కలిసి బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఇకపై గౌండ్లపాలెం ప్రాథమిక పాఠశాల పనిచేస్తుందని, గ్రామం లోని ప్రాథమిక పాఠశాల ఈడు పిల్లలందరిని పాఠశాలకు పంపించాలని కోరారు. తల్లిదండ్రులలో స్పందించారని ఎం ఈ ఓ తెలిపారు. గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి తో మాట్లాడి పాఠశాలను శుభ్రపర్చాలని కోరతామని తెలిపారు. పాఠశాలకు అవసరమైన విద్యుత్, ఫ్యాన్లు, మంచినీరు, మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయని గ్రామ పాఠశాలను పునరుద్ధరించుకుందామని గ్రామస్థులకు ఎం ఈ ఓ విజ్ఞప్తి చేశారు.

# కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యంను తక్షణం తరలించాలి

- **బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**
- **తక్షణమే కొనుగోలు చేయాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందచేత**

చొప్పదండి /కరీంనగర్, మే 21 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లక్షకు పైగా నింపిన బస్తాలు మరియు ధాన్యం పేరుకుపోయి, దాదాపు 50 శాతం ధాన్యం కేంద్రాల్లోనే ఉండిపోయిందని, ప్రభుత్వం తక్షణం స్పందించి ఈ ధాన్యాన్ని తరలించి రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ చొప్పదండి, , రూరల్, టౌన్ బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి స్థానిక తహశీల్దార్ నవీన్ కుమార్కు బుధవారం (లేదా ఈరోజు) ఒక వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇస్తున్న హామీలు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమవుతున్నాయని క్షేత్రస్థాయిలో ధాన్యం తరలింపునకు ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంలో రోజుకు కనీసం 3 శాతం కూడా తరలించడం లేదని,ఇదే పరిస్థితి ఉంటే మరో నెల రోజులైనా ధాన్యం తరలింపు పూర్తి కాదు అని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ నెల 25వ తేదీన నూతన వ్యవసాయ కార్తె (రోహిణి) వస్తున్నందున, ఆలోపే ధాన్యం పూర్తిగా తరలించాలని జిల్లా యంత్రాంగం ఆదేశించినా, క్షేత్రస్థాయిలో అది ఎక్కడా అమలు కావడం లేదన్నారు.జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు ధాన్య దిగుమతి చేసుకోకపోవడంతో లారీ యజమానులు లారీలు పెట్టడానికి వెనకడుగు వేస్తున్నారు. ప్రభుత్వ సూచనలను మిల్లర్లు పాటించడం లేదు, సరికదా మిల్లర్ల సూచనలనే ప్రభుత్వమే పాటిస్తున్నట్టు కనిపిస్తోందని ఆరోపించారు.ప్రభుత్వం సకాలంలో గోనె సంచులు ఇవ్వకపోవడం తో, దేశాయిపేటలో రైతులే సొంతంగా సంచులు కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందనిఅకాల వర్షాలు పడితే ధాన్యం రంగు మారి అటు రైతులు, ఇటు ప్రభుత్వం ఇద్దరూ నష్టపోయే ప్రమాదం ఉందనీ అయినా సరే అధికారుల్లో చలనం లేకపోవడం దారుణమని వాపోయారు.నాణ్యమైన ధాన్యాన్ని బి గ్రేడ్ లో కొంటుంటే జిల్లా కలెక్టర్ఎందుకు ప్రశ్నించడం లేదన్నారుకరీంనగర్ జిల్లా కలెక్టర్ యుద్ధప్రాతిపదికన మిల్లర్లు, అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణమే తరలించేలా చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో:బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, గొల్ల గట్టయ్యసింగిరెడ్డి భూమిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేష్ ఎడ్ల సురేష్, చల్ల అనుష్, మాజీ ఉపసర్పంచ్లు విలసాగరం అంజయ్య, బైరగొని కిట్టు గౌడ్,సంఘ నరేష్ , కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు కళ్లెం మనిష్ రెడ్డి, పెంచికల రమాదేవి, జొంగోని తిరుపతి గౌడ్, దొంతి సారపు సంపత్, తాటికొండ కుమార్, మంచి కట్ల మల్లేష్, తాడూరి శివకృష్ణ, రాపల్లి శ్రీనివాస్, గుర్రం సమరసింహారెడ్డి, ఒడ్నాల శశిధర్, అమరగుండ తిరుపతి, నెల్లి అనిల్ ,ఊరెళ్ల తిరుపతి, ఒరుగుల తిరుపతి, బైకన్ రాజు బైర మల్లేష్, , కాలోజీ వెంకటరమణ, చుక్క శ్రీకాంత్ , కొత్తూరి అశోక్ అర్ధవెల్లి శ్రీనివాస్,, స్వర్గం కళ్యాణ్, భక్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# కోర్టు స్టే ఉన్నప్పటికీ అధికార గర్వంతో అక్రమ పనులు

- **రచ్చ గుట్ట మట్టిని అక్రమంగా తరలిస్తున్న వైనం**
- **బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపణ**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామ శివారులో ఉన్న రచ్చ గుట్ట నుండి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని, దీనికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సహకరిస్తున్నాడని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన గురువారం మట్టి తవ్వకాలు జరుగుతున్న రచ్చ గుట్ట పరిసరాలను పరిశీలించారు. ఈ గుట్టపై ఎలాంటి తవ్వకాలు జరపవద్దని కోర్టు స్టే ఉన్నప్పటికీ ప్రభుత్వ అండదండలతో ఇష్టారాజ్యంగా అనుమతులు ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో లింగాపూర్ సమీపంలో ఉన్న గుట్టను సైతం మట్టిని అక్రమంగా తరలించారని గుర్తు చేశారు. ప్రస్తుతం మట్టి తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లారీల ద్వారా అక్రమంగా తరలిస్తూ రోడ్డు విస్తరణ పనులకు వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే 20 కోట్ల విలువ చేసే మట్టిని దౌర్జన్యంగా తరలించారని అన్నారు. ఈ విషయంలో కనీసం మైనింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సహజ వనరులు దోచుకోవడం వల్ల భవిష్యత్తులో పర్యావరణానికి పెనుముప్పు తయారవుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి, ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించాల్సిన ప్రజాప్రతినిధులు అక్రమంగా సహజ వనరులను దోచుకోవడం సరైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని... లేదంటే లీగల్ గా కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. అధికారం అడ్డం పెట్టుకొని అక్రమాలు పాల్పడితే ఊరుకునేది లేదని, భవిష్యత్తులో ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రానున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని, ప్రజలు, రైతులు అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉంటారని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరివేద ప్రవంతి- శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య- మధుకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్ యాదవ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు మెరుగు రమేష్ గౌడ్, బండి మహేష్ గౌడ్, కోల మధుకర్ పటేల్, గోలి ప్రకాష్, గుడి రమేష్ రెడ్డి, తరుణ్, జాహెద్ పాషా, అల్లి గణేష్, కదర్ల శ్రీధర్ తదితరులు ఉన్నారు.



# వ్యవస్థపై విసుగు.. సరికొత్త నినాదం

- **'కాక్రోచ్ జనతా పార్టీ' సోషల్ మీడియా సంచలనం ?**

అక్షరం న్యూస్ ప్రతినిధి, సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా, మే 21,

(మహమ్మద్ యూసుఫ్ అలీ )




ఈ మధ్య కాలంలో డిజిటల్ ప్లాట్ఫారమ్ల పై విచిత్రంగా వినిపిస్తున్న పేరు "కాక్రోచ్ జనతా పార్టీ". మొదటిసారి వినడానికి ఇది ఒక హాస్యాస్పదమైన, వ్యంగ్య పూరితమైన పదంగా అనిపించినప్పటికీ, దీని వెనుక యువత ఆక్రోశం, అసంతృప్తి కనబడుతుంది. ఇది కేవలం ఒక మీమ్ , సోషల్ మీడియా ట్రెండ్ మాత్రమేనా? లేక భారత దేశంలో రాబోయే ఒక పెద్ద 'జెన్ జీ' ఉద్యమానికి, యువత తిరుగుబాటుకు సంకేతమా? అనే కోణంలో ఒక చర్చ మొదలయ్యింది. సాంకేతికంగా చూస్తే, బొద్దింక అనేది ఎలాంటి కఠినమైన పరిస్థితులనైనా తట్టుకుని జీవించగల ఒక అసాధారణ జీవి. అణు విస్ఫోటనం సంభవించినా అది బతకగలదని అంటారు. ప్రస్తుత యువత తమను తాము ఈ 'కాక్రోచ్'లతో పోల్చుకోవడానికి ప్రధాన కారణం సమాజంలో వారు ఎదుర్కొంటున్న కష్టతరమైన సవాళ్లే. ఎన్ని డిగ్రీలు చదివినా ఉద్యోగాలు లేకపోవడం, ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షల పేపర్లు పదే పదే లీక్ అవ్వడం,తద్వారా వారి భవిష్యత్తు అంధకారమవ్వడం, పెరుగుతున్న జీవన వ్యయం లాంటి ఎన్నో సమస్యలతో నేటి తరం సత మతమవుతోంది. ఇప్పుడున్న పరిస్తితుల్లో రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా తమదైన శైలిలో నిలబడతామని యువత వేస్తున్న వ్యంగ్యాస్త్రమే ఈ "కాక్రోచ్ జనతా పార్టీ" భావజాలం. ఇది ఖచ్చితంగా యువత తిరుగుబాటుకు ప్రారంభమని చెప్పక తప్పదు. గతంలో యువత రాజకీయాల్లోకి రావడానికి లేదా వ్యవస్థను ప్రశ్నించడానికి వెనుకాడేవారు. కానీ నేటి డిజిటల్ యుగంలో యువతకు హక్కుల పట్ల అవగాహన పెరిగింది. దేశ రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచితాలు, మతాలు,కులాల పేరుతో రాజకీయ పార్టీలు చేస్తున్న రాజకీయంతో యువత లో అసహనం పెరిగింది. కొంత వెనక్కి వెళ్ళి చూస్తే వ్యవస్థ మార్పు కోసం పిలుపునిచ్చిన వారందరికి ఆశ వాహులై జై కొట్టారు 'అన్న హజారే ఉద్యమానికి తోడుగా నిలబడి, దేశ యువత మార్పు కోరుకుంటుందని సంకేతాలు ఇచ్చారు ఆ తర్వాత జరిగిన రాజకీయ మార్పు లో దేశం నలువైపుల నుంచి యువత కేజారీవాల్ ఆద్వర్యం లో ఏర్పడ్డ ఆమ్ ఆద్మీ పార్టీ కు మద్దతు పలికారు. ఇవేవీ యువత ను సంతృప్తి పరచలేక ఇతర రాజకీయ పార్టీ ల మాదిరిగా మారి పోయాయి. పారదర్శక వ్యవస్థలు,ఉద్యోగాలు, స్వచ్ఛమైన పాలన,సామాజిక న్యాయం,లాంటి సమస్యలు ఎవరు లేవనెత్తినా అందుకు దేశ యువత నడుం బిగించి తోడు నడిచింది. కానీ ఆశించిన ఫలితాలు అందుకోలేక మోసపోయింది. వారిని కేవలం ఓటు బ్యాంకు లా ఉపయోగించుకుంటున్నారని గ్రహించింది. అందుకే యువత తన ఫంథా మార్చి వ్యవస్థ ల పై, రాజకీయ పార్టీల పై సోషల్ మీడియా ను ఆధారం చేసుకుని దాడి కు దిగింది. ఇప్పుడు గతానికి భిన్నంగా బొద్దింక పేరు తో రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయడమే కాకుండా, ఒక హ్యాష్ట్యాగ్ తో ప్రభుత్వాలను కదిలించగల డిజిటల్ శక్తి నేటి యువతకు సొంతమైంధి. దానికి పర్యవసానమే వినూత్న నిరసన గా కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం.దానికో మనిఫెస్టో కూడ జత చేయడం తో వేఘంగా యువత ఫాలోవర్లు గా చేరుతున్నారు. ఇప్పుడు సోషల్ మీడియా లో ఇదోక సంచలనంగా చెప్పుకోవచ్చు. అయితే ఈ ఉద్యమాన్ని జెన్ జీ' తరహా ఉద్యమానికి పునాదిగా కొందరు చూస్తున్నారు. ఈ జెన్ జీ ప్రపంచవ్యాప్తంగా విభిన్నమైన ఆలోచనా ధోరణిని కలిగి ఉంది. వీరు పాత పద్ధతులను, మూస రాజకీయాలను అస్సలు సహించరు. వీరు ఏ ఒక్క రాజకీయ పార్టీకో, సిద్ధాంతానికో బానిసలుగా ఉండటానికి ఇష్టపడరు. గతం లో ఒక పార్టీని సమర్థించిన యువతే, ఈరోజు ఆ పార్టీ తప్పు చేస్తే నిలదీస్తోంది. కుల, మత సమీకరణాల కంటే మెరిట్, పారదర్శకతను, ఉచిత పథకాల కంటే ఉపాధి, స్టార్టప్ అవకాశాలను వారు కోరుకుంటున్నారు. ఈ స్వతంత్ర ఆలోచనా శైలీ మన దేశ యువత లో కూడ ఊపందుకుంధి. అందుకే మారుతున్న యువత మనస్తత్వానికి మన దేశంలో కూడ సరికొత్త 'జెన్ జీ' ఉద్యమ సెగలు లేస్తాయా అనే అనుమానాలు పుట్టుకొస్తున్నాయి. 'కాక్రోచ్ జనతా పార్టీ' అనేది రేపు ఎన్నికల్లో పోటీ చేసే నిజమైన రాజకీయ పార్టీ కాకపోవచ్చు. కానీ, దీని వెనుక దాగి ఉన్న ఆవేదన, ఆక్రోశం మాత్రం వంద శాతం నిజం. ఇది కేవలం ఒక మీమ్ కాదు, నిశ్శబ్దంగా మొదలవుతున్న ఒక వ్యవస్థాగత తిరుగుబాటు. ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు ఇప్పటికైనా యువత మనోభావాలను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించకపోతే... ఈ 'జెన్ జీ' తరం సాంప్రదాయ రాజకీయాలను పక్కనబెట్టి, తమదైన శైలిలో సరికొత్త రాజకీయ విప్లవానికి తెరలేపడం ఖాయం.

# చొప్పదండిలో ఘనంగా రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి



చొప్పదండి/ కరీంనగర్, మే 21 (అక్షరం న్యూస్ )

భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఆద్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో టెలికాం రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకు రావడంతో పాటు, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి 18 సంవత్సరాలు దాటిన యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత కూడా వారిదేనన్నారు. భవిష్యత్తులో వారి ఆలోచనలను, ఆశయాలను భావి తరాలకు అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం ఆవరణలోని ప్యూరిఫయిడ్ వాటర్ ప్లాంట్ ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోండి

- అయిదు రూపాయలకే 20 లీటర్ల నీరు లభ్యం
- చొప్పదండి మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు



చొప్పదండి /కరీంనగర్,మే 21 (అక్షరం న్యూస్ )

పురపాలక సంఘం ఆవరణలోని ప్యూరిఫయిడ్ వాటర్ ప్లాంట్ ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోండనిచొప్పదండి మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు తెలిపారు.

అయిదు రూపాయలకే 20 లీటర్ల నీరు లభిస్తుందని ఆయన అన్నారు. కావున పట్టణ ప్రజలు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోగలరని అన్నారు.

## వరి ధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



చిగురుమామిడి: మే 21, అక్షరం న్యూస్,

వరి ధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలి, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తూకం వేసి మిల్లర్లకు తరలించాలని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్ అన్నారు.గురువారం మండలంలోని కొండాపూర్,నవాబుపేట,ఇందుర్తి,ఓగులాపూర్, ముల్కనూర్,ముదిమాణిక్యం గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం దిగుమతిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని,హమాలీలు,రైతుల సహకారంతో ప్రభుత్వ లక్ష్యానికి అనుకూలంగా మూడు రోజుల్లో సెంటర్లను పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధాన్యం కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచ్ లు చింతపుల నరేందర్,గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లై డిటిఎస్ విజయకుమార్, సివిల్ సప్లై ఫుడ్ ఇన్స్పెక్టర్ అన్వర్ కహాన్,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, ఐకెపి ఏపీఎం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గీకురు రవీందర్, సాంబారి బాబు,బడుకోలు దేవేందర్ రెడ్డి,చిట్టుమల్ల రవీందర్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐ నాగరాజు, డీసీఎంఎస్ నిర్వాహకులు చీల లక్ష్మారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉపసర్పంచ్ చింతపూల అనిల్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థుల ఆదరు శాతం

# నమోదుకు సమీక్ష సమావేశం





ఓదెల/ పెద్దపల్లి మే21 (అక్షరం న్యూస్)

ఓదెల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల 100 శాతం పెంచేందుకు గ్రామ సర్పంచ్ కనక రెడ్డి సతీష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ గ్రామపంచాయతీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, అమ్మ కమిటీ సభ్యులు కలిసి ఓదెల గ్రామంలోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో 6 నుండి 14 సంవత్సరాల విద్యార్థులను నమోదు చేయించాలని మరియు ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అందే అన్ని రకాల సదుపాయాలను గురించి పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని అందరూ తప్పనిసరిగా బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను నమోదు చేయించాలని ప్రాథమిక పాఠశాలలో ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో నమోదు చేయించాలని తెలిపారు. సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు అమ్మ కమిటీ సభ్యులు పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు అమ్మ కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్నికి అవుతయిన వరి ధాన్యం





ఓదెల/ పెద్దపల్లి మే21 (అక్షరం న్యూస్)

ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడి చాలా వచ్చి సంబరపడ్డ రైతుకు కన్నీరే మిగిలింది కాంటబెట్టి. పంపిస్తామన్న సమయానికి అగ్ని దేవుడికి ఆహారం ఇవ్వడం అన్నదాత గుండె తరుక్కుపోయింది కళ్ళముందే కాలిపోతుంటే దిక్కుతోచలేని స్థితిలో రైతు ఏడవడం తప్ప మరి ఏమి మిగలలేదు సడన్గా ఎక్కడి నుండి వచ్చిందో తెలియదు కానీ రైతులను నిలువునా ముంచిన సంఘటన ఇందుర్తి గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే :ఓదెల మండలంలోని ఇందూర్తి గ్రామ శివారులో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో పెద్ద ఎత్తున వరి ధాన్యం దగ్ధమైంది. కోత పూర్తయిన అనంతరం పొలాల్లో నిల్వ ఉంచిన వరి ధాన్యానికి అకస్మాత్తుగా మంటలు అంటుకోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. మంటలు వేగంగా వ్యాపించి ధాన్యం కుప్పలు, సంచుల్లో నింపిన వడ్లు కాలిపోయాయి.సమాచారం అందుకున్న స్థానికులు, రైతులు తోటి హమాలీలు కలిసి ట్యాంకర్ సహాయం తో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే భారీ నష్టం మేల్ ఫిమేల్ హైబ్రిడ్ వరి ధాన్యం మంటల దాటికి పూర్తిగా కాలిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు రైతులు కోరుతున్నారు.





## తారకరామ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే ఈ కార్యక్రమం సి ఐ రంజిత్ రావు





ఓదెల/పెద్దపల్లి మే21(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల తారకరామ కాలనీలో గురువారం సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు ఎస్సై దికొండ రమేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో నిర్వహించారు కాలనీలో పోలీసులు అదంగా వాహనాలను తరికి సరైన పత్రాలు నంబర్ ప్లేట్ లేని 90 ద్విచక్ర వాహనాలను కలిగి చేసి ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన వాహనదారులపై జరిమానా విధించారు అనంతరం ఈ సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు మాట్లాడుతూ.. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు,షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 చేయాలని సూచించారుచట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని పేర్కొన్నారు. వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలని, ప్రతి వాహనదారుడు తమ తమ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ కలిగి ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్ కి వచ్చే లింక్స్ ఓపెన్ చేయకూడదని, మీ ప్రమేయం లేకుండా మీ మొబైల్ ఫోన్ కి వచ్చే ఓటిపి ఎవరికి కూడా చెప్పవద్దు అని, ఒకవేళ సైబర్ మోసానికి గురైనట్లు మీరు గుర్తిస్తే వెంటనే 1930 కి కాల్ చేయాలని ప్రజలకు సి ఐ విజ్ఞప్తి చేశారు. గంజాయి, జూదం లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కాలనీలో గంజాయి తాగినా, విక్రయించినా నేరమని, గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ కి సమాచారం అందించాలన్నారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల్లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వాటి ప్రాముఖ్యతను వివరించారు.అనుమానిత వ్యక్తులు ఎవరైనా మీ మీ ప్రాంతాల్లో సంచరిస్తే డయల్ 100 కానీ, స్థానిక పరిధిలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సి ఐ వెల్లడించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలందరూ నేరాల నియంత్రణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని సిఐ రంజిత్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దికొండ రమేష్ ఏఎస్ఐ రత్నాకర్ పోలీస్ కానిస్టేబుళ్లు రాము. రాజేందర్ శంకర్. నరేశ్. రజిత. సుస్మిత తోపాటు కాలనీవాసులు దాదాపు 200 మంది హాజరయ్యా

# వరంగల్ నగరంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకుల.



వరంగల్ జిల్లా/ వరంగల్ టౌన్/ మే 21/ అక్షరం న్యూస్ -:

వరంగల్ నగరంలో ఎంజీఎం కూడలిలో గురువారం మాజీ ప్రధాని దివంగత నేత స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వెనకాల వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, వరంగల్ మాజీ మేయర్ గుండు సుధారాణి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తూల రవి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ నాయక్, మహిళా అధ్యక్షురాలు బంక సరళ, బీసీ సెల్ అధ్యక్షుడు వరుస తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ నగర అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ కరాటే ప్రభాకర్, వై భాస్కర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్, కోదాటి అన్యులు కామాలుద్దీన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి దశాదిశా చూపిన మహనీయుడు రాజీవ్ గాంధీ ఆని అన్నారు. అదేవిధంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని టెక్నాలజీ పరంగా ముందు వరుసలో నిలబెట్టిన గొప్ప దార్శినికుడని కొనియాడారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలకే ఓటు హక్కు, ప్రైవేట్ బ్యాంకులను జాతీయ పనులు చేసిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తన యొక్క ప్రతి పనిలో బడుగుల కోసం ఆశించిన గొప్ప రాజకీయంలోని కొన్ని ఆడారు అదేవిధంగా ఇండియాలో వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త రాజీవ్ గాంధీ లెక్క ప్రజలతో మమేకమై ప్రజల కొరకు నిలబడాలని అప్పుడే రాజీవ్ గాంధీకి నిజమైన నివాళులు అని చెప్పినారు.

# షార్ట్ సర్క్యూట్ తో పశుగ్రాసం పూర్తిగా దగ్ధం

- పాడి గేదె కి తీవ్ర గాయాలు



చిగురు మామిడి/మే 21 , అక్షరం న్యూస్,

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగింది. రైతు నర్సింగోజు రాజమౌళి అనే రైతుకు చెందిన పశువుల కొట్టం పక్కన నిలువ చేసుకున్న పశుగ్రాసం 500 గడ్డి కట్టలు పూర్తిగా దగ్ధం అయినాయి. మరియు లక్ష రూపాయల విలువచేసే పాడిగేదే మంటల్లో చిక్కుకొని తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు బాధిత రైతు రోదిస్తూ తెలిపారు. రైతులు అగ్నిమాపక వాహనానికి సమాచారం ఇవ్వగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పాడి గేదె 80 శాతం మంటల్లో కాల్ పోయినందున బాధిత రైతు ను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు చరమ గీతం

- ఆకలి యుద్ధం ఆడియో విడుదల చేసిన కలవేన శంకర్.

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 21/ అక్షరం న్యూస్ -:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు చరమ గీతం పాడుతామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో ప్రజానాట్యమండలి రూపొందించిన "ఆకలి యుద్ధం" పాటల సీడీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలు పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నాయని అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధానాలను అమలు చేస్తూ ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరిస్తోందని విమర్శించారు. ప్రజల ఆకలి, నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులను ప్రతిబింబించే విధంగా "ఆకలి యుద్ధం" పాటలు రూపొందించబడినట్లు తెలిపారు.

ప్రజానాట్యమండలి కళాకారులు ప్రజల సమస్యలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని పేర్కొంటూ, ధరల పెరుగుదలపై ప్రజలు ఐక్యంగా పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపక అధ్యక్షులు అంతడుపుల నాగరాజు ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, మేకల దాసు, మిట్టపల్లి పౌలు, లింగం రవి, బియ్యాల ఉపేందర్, కామెర దుర్గరాజ్, రేగుంట చంద్రకళ, బబ్బెర రాజేందర్, కొప్పర్తి రవి ప్రజానాట్యమండలి మరియు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



# వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు - పట్టణ ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి

- చొప్పదండి మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు సూచన



చొప్పదండి /కరీంనగర్,మే 21 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రస్తుతం ఎండాకాలము దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నందున పట్టణ ప్రజలు మధ్యాహ్నము 12గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండ ఉండగలరని,ఒకవేళ అత్యవసర పరిస్థితిలో వెళ్లవలసి వస్తే ఈ దిగువ సూచించిన తగు జాగ్రతలు పాటించగలరని చొప్పదండి పట్టణ మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు సూచించారు. 1. వేడి తరంగాలు (వడగాల్పులు) ఎక్కువగా ఉండే సమయంలో బయటకు వెళ్లకుండ ఉండండి. అధిక వేడి ఎండ బారినా పడకుండా తలకు టవల్, రుమాలు లేదా టోపీలు ధరించాలి 2. తెల్లవారు మరియు సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లడం మంచిది. 3. డెహైడ్రేషన్‌ను నివారించడానికి ఎక్కువగా నీరు తాగండి, ఒఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచుకోండి. 4. దేహంలో నీరు సరిపోకపోతే వేడి-వేడి తరంగాల వల్ల కలిగే ప్రమాదాలు పెరుగుతాయి. 5. ఎండ వేడికి గురికాకుండా ఉండండి, వేడి తరంగాలు ఎక్కువగా ఉండే సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిది. 6. బయటకు వెళ్లవలసి వస్తే కాటన్ తెలుపు మరియు లైట్-కలర్డ్ బట్టలను ధరించండి. 7. చల్లని ప్రదేశాలలో ఉండటం వలన వేడి తరంగాల నుండి తప్పించుకోవచ్చు. 8. వేడి తరంగాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలలో డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్, హీట్ ఎక్జాస్టేషన్ మొదలైనవి ఉన్నాయి. 9. రేకుల షెడ్డు కలిగిన ఇంటి యజమానులు ఇంటిలోకి ఆదిక వేడి రాకుండా రేకుల క్రింద తగు జాగ్రతలు పాటించగలరు. 10. భవాన నిర్మాణ కార్మికులు ఆదిక వేడి సమయములో అనగా మధ్యాహ్నం 12 గంటల నుండి 3గంటల వరకు ఎండ తగిలే ప్రదేశములో పనిచేయకూడదు

కావున పట్టణంలోని ప్రజలందరూ పై జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు తెలిపారు.

# టీఆర్ఎస్ జెండా పండుగ బాధ్యుడిగా కొమురయ్య యాదవ్



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్/ మే 21 / అక్షరం న్యూస్

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జెండా పండుగ వేడుకల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జ్‌గా సలేంద్ర కొమురయ్య యాదవ్ నియమితులయ్యారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మే 20 నుండి జూన్ 20 వరకు నెల రోజుల పాటు ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధిష్టానం ఈ నియామకం చేపట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని 33 జిల్లాలతో పాటు 119 శాసనసభ నియోజకవర్గాలకు రాష్ట్ర, జిల్లా స్థాయి పర్యవేక్షకులను, బాధ్యులను పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించగా, పెద్దపల్లి జిల్లా బాధ్యతలను సలేంద్ర కొమురయ్యకు అప్పగించారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు, తనకు సహకరించిన పార్టీ పెద్దలకు, నాయకులకు సలేంద్ర కొమురయ్య యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఇచ్చిన బాధ్యతలను పూర్తి శ్రద్ధతో నిర్వహిస్తూ, జిల్లాలోని పార్టీ నాయకులను, ఉద్యమకారులను కలుపుకొని సమన్వయంతో ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండా గద్దెలను విజయవంతంగా నిర్వహిస్తూ, జిల్లాలో తెలంగాణ రక్షణ సేన బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని కొమురయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / మే 21 / అక్షరం న్యూస్ -:

దేశ యువతకు ఆదర్శప్రాయుడు భారత దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి సరికొత్త భవిష్యత్తుకు నాంది పలికిన భారతరత్న మాజీ ప్రధాని శ్రీ. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం రోజున పెద్దపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గల గాంధీ విగ్రహం వద్ద ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కౌన్సిలర్లు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి వారి ఆశయాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, సయ్యద్ మస్రత్, కౌన్సిలర్లు అమరేష్, పాగాల శ్రీకాంత్, తూముల సుభాష్ రావు, నదీమ్, మంథని నర్సింగ్, మూలుగురి కమల్, ఆదిల్ ఖాన్, సల్మాన్, పూదరీ మహేందర్, క్రాంతి కుమార్, అమీరిశెట్టి సతీష్, మందల సత్యనారాయణ, శ్రీమాన్, నరేంద్ర చారి, దేవరకొండ రాజు, దేవనంది దేవరాజు, తిరి రాజు, ముంజ రమేష్, సతీష్, భాష మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# వైరా క్యాంపు కార్యాలయంలో షేక్ రహీమ్ ఎస్ ఐ ఉద్యోగ విరమణ మహోత్సవం



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21( అక్షరం న్యూస్)

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గురువారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఘనంగా షేక్ రహీమ్ ను సన్మానించారు షేక్ రహీమ్ మారుమూల గ్రామం సిద్దిక్ నగర్ లో పుట్టి 1984 లో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ డిపార్ట్ మెంట్ లో ఉద్యోగం సంపాదించి అంచలంచెలుగా ఎదిగి ఎస్ ఐ గా ప్రమోషన్ పొంది రిటైర్ మెంట్ అయిన సందర్భంగా ఈరోజు వైరా ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ నియోజకవర్గ ప్రజలతో కలసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వైరాఏమ్మెల్యే మాట్లాడుతూరహీమ్ సంవత్సరాలు వైరా నియోజకవర్గ ఇంచార్జి గా ఇంటిలిజెన్స్ వ్యవస్థలో పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెలుకువలను తెలియజేసి కాంగ్రెస్ గెలుపులో రహీమ్ కృషి అభినందనీయమని అన్నారు. ప్రజల అవసరాలను ప్రభుత్వానికి చేరవేసి ప్రజాభిమానిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడినారు. రిటైర్ మెంట్ అయినాక కూడా రహీమ్ సేవలను ఉపయోగించుకుందామని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమం కు ఎదునూరి సీతారాములు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కట్ల సంతోష్ వైరా మున్సిపల్ వైస్ చైర్మన్, మచ్చా బుజ్జిబాబు డాక్టర్స్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాపా మురళీకృష్ణ , టిపిసిసి జనరల్ సెక్రెటరీ కట్ల రంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు, వడ్డె నారాయణ రావు కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, చెట్టుపల్లి వెంకటేశ్వరరావు ఏన్కూర్ మాజీ జడ్పీటీసీ బానోత్ మంగీలాల్ జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, దార్న రాజశేఖర్ వైరా పట్టణ నాయకులు ,స్వర్ణ నరేందర్ ఏన్కూర్ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ తదితరులు హాజరైనారు

# సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎరుకల వెంకటేష్ గౌడ్.



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 21 : అక్షరం న్యూస్ : గురువారం రోజు దత్తాయపల్లి యంగ్ డైనమిక్ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ జిట్టా కిషన్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పల మల్లేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరుప్పల బాలయ్య, ధ్యాన బోయిన నర్సింహులు తదితరులున్నారు.

# సోమారంలో కాంగ్రెస్ నేత పెంట సుభాష్ రెడ్డి ని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 21 : అక్షరం న్యూస్ : గురువారం రోజు రాజాపేట మండలం సోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెంట సుభాష్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను పరామర్శించడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు సుభాష్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరుకు కూతురుగా అనస్వర

చిత్రపరిశ్రమలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికి వరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది. ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు.

# కోలేటి నవీన్ కు మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరం న్యూస్)

ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతి శాఖ సీనియర్ సభ్యులు కోలేటి నవీన్ తండ్రి ప్రభాకర్ గురువారం కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కోలేటి నవీన్‌కు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభాకర్ మృతి పట్ల ఆయన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ప్రభాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సైకిల్ యాత్ర మూటకొండూరు అభివృద్ధి పనుల పరిశీలన



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 21 : అక్షరం న్యూస్ -: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం నుండి మూటకొండూరు మండలం వరకు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సైకిల్ యాత్ర చేపట్టారు. ప్రజా సమస్యలపై తనదైన శైలిలో స్పందిస్తూ, సామాన్య ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంగా ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైకిల్ యాత్ర అనంతరం మూటకొండూరు మండలంలోని పలు ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతుల కష్టానికి తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరియు తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం మరియు ప్రాంత అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. (రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు) భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మూటకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,స్థానిక పార్టీ నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొనారు.

# తండాల కష్టాలు శాశ్వతంగా తీరుస్తా

- మంత్రి పొంగులేటి హామీ
- గోప తండా బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరం న్యూస్)

కూసుమంచి : "నేను ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో పర్యటించిన అనేక సందర్భాల్లో రహదారి అధ్వాన్నంగా మారి గిరిజన బిడ్డలు పడిన రవాణా కష్టాలను కళ్లారా చూశాను. ఇక్కడి ప్రజల ఆశీర్వాదమే నేడు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. మంత్రి హోదాలో ఈ గడ్డ రుణం తీర్చుకుంటా.. తండాల కష్టాలు శాశ్వతంగా తీరుస్తా" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా వద్ద నర్సింహులగూడెం నుంచి గోప తండా వరకు రూ.7.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఆయన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే 3 నెలల్లోగా ఈ రోడ్డును పూర్తి చేయాలని స్పష్టమైన గడువు విధించారు. నర్సింహులగూడెం సమగ్ర అభివృద్ధికి ఇప్పటివరకు రూ.17 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా.. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు, రూ.2 లక్షల రుణమాఫీ, సన్నబియ్యం బోనస్ వంటి సంక్షేమ పథకాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ప్రకృతి వినాశనం మానవ జాతికి పెను ముప్పు





- పర్యావరణ పరిరక్షణ కోసం కళాకారులు, కవులు, రచయితలు ఉద్యమకారులుగా మారాలి..
- భవిష్యత్ తరాల కోసం ఇప్పుడే ప్రకృతిని కాపాడకపోతే అనర్థాలే ..
- : ప్రముఖ సంగీత దర్శకులు బల్లెపల్లి మోహన్, లీలా లక్ష్మా రెడ్డి ..
- ది ఎర్త్ సెంటర్‌లో రెండు రోజుల పర్యావరణ చైతన్య సమ్మేళనం ఘన ముగింపు..

కడ్తాల్ మే 21(అక్షరం న్యూస్ ):

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పర్యావరణ కాలుష్యం, అటవీ వినాశనం, నీటి వనరుల క్షీణత, భూగర్భ జలాల తగ్గుదల, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వంటి పరిణామాలు భవిష్యత్ తరాల మనుగడకే పెను ప్రమాదంగా మారుతున్నాయని ప్రముఖ సంగీత దర్శకులు బల్లెపల్లి మోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. కడ్తాల్ మండలంలోని అన్మాస్ పల్లి ది ఎర్త్ సెంటర్‌లో కవులు, రచయితలు, కళాకారులతో నిర్వహించిన రెండు రోజుల పర్యావరణ చైతన్య సమావేశం గురువారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బల్లెపల్లి మోహన్ మాట్లాడుతూ, గతంలో మనుషులు ప్రకృతి సంపదను విచ్చలవిడిగా వినియోగించడం వల్లే నేడు ప్రకృతి తన ప్రతీకారాన్ని చూపుతోందన్నారు. ఎండలు, వర్షాభావం, అనూహ్య వర్షాలు, వరదలు, తుఫానులు, వాతావరణ అసమతుల్యత---ఖశ్రీశ్రీ ఇవన్నీ ప్రకృతి హెచ్చరికలేనని పేర్కొన్నారు. మన అవసరాల కోసం ప్రకృతిని దోచుకోవడం ఆపకపోతే రాబోయే తరాలు తీవ్రమైన సంక్షోభాలను ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కవులు, కళాకారులు ప్రజల్లో దేశభక్తిని నింపినట్లు, తెలంగాణ ఉద్యమంలో కళాకారుల గళం ప్రజలను ఏకం చేసినట్లు, నేడు పర్యావరణ పరిరక్షణ కోసం కూడా అదే స్థాయిలో ఉద్యమం అవసరమని ఆయన అన్నారు. పాటలు, పద్యాలు, నాటకాలు, జానపద కళారూపాలు ప్రజల్లో గొప్ప మార్పు తీసుకురాగలవని, ప్రతి కళాకారుడు సమాజ బాధ్యతను గుర్తించి ప్రకృతి రక్షణ కోసం తన గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సీజీఆర్) పర్యావరణ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి మాత మనిషికి ఇచ్చిన వరాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజలందరి భాగస్వామ్యంతో ముందుకు సాగాల్సిన సామాజిక ఉద్యమమని అన్నారు. ఈ రెండు రోజుల సమావేశంలో పర్యావరణ సంక్షోభం, వాతావరణ మార్పులు, అడవుల సంరక్షణ, నీటి వనరుల పరిరక్షణ, భూమి ఉష్ణోగ్రతల పెరుగుదల, భవిష్యత్ తరాలపై పడే ప్రభావం వంటి అంశాలపై విస్తృత చర్చలు జరిగాయని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కవులు, రచయితలు, కళాకారులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు. ప్రకృతి పరిరక్షణ కోసం తమతో కలిసి ముందుకు వచ్చిన కవులు, రచయితలు, కళాకారులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ సంస్థ ఫౌండర్ లక్ష్మారెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ రావు, డాక్టర్ జగన్, ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఎస్కే లెనిన్ బాబు, ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ నక్క సాయి భాస్కర్ రెడ్డి, యానాల వెంకటరెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, 'సుస్థిర పుడమి' పత్రిక సంపాదకులు రమేష్ రావు, కవులు, రచయితలు, కళాకారులు, సీజీఆర్ సంస్థ సిబ్బంది మామిడి శంకరయ్య, నాగేష్, రజనీకాంత్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ఆరా తీసిన వైస్ చైర్మన్, కమిషనర్.





- ఆసుపత్రి సౌకర్యాలపై రోగులను అడిగి తెలుసుకున్న అధికారులు.
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచన.
- డాక్టర్లు సమయపాలన పాటించాలని సూచన.

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / మే 21 / అక్షరం న్యూస్ -: అశ్వారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని అక్కడ చికిత్స పొందుతున్న రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో మాట్లాడిన అధికారులు డాక్టర్లు సమయానికి విధులకు హాజరై ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు జూపల్లి ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు మిండా హరిబాబు, చిన్నంశెట్టి శ్రీను, నార్లపాటి మౌనిక, నార్లపాటి దివాకర్, నండ్రు రమేష్, కాసాని పద్మశేఖర్, తాడేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో దళారులను నమ్మకండి మోసపోకండి

- నేరుగా మున్సిపాలిటీ అధికారులను సంప్రదించండి..
- ఆదాయానికి గండి కొడుతున్న వారిపై ఎమ్మెల్యే ఆగ్రహం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల ప్రజలకు , వ్యాపారస్తులకు విజ్ఞప్తి .వైరా మున్సిపాలిటీలో నిర్మించుకుంటున్న నూతన భవనాల అనుమతులు కొరకు, పాత ఇండ్లు కి మున్సిపాలిటీలో ఇంటి నెంబర్ల కొరకు , ఇంటి పన్నులు అధికంగా వస్తే వాటిని తగ్గిస్తామని, అదేవిధంగా వ్యాపారస్తుల వద్ద ట్రేడ్ లైసెన్సు ఫీజులు రెన్యువల్ విషయంలో మున్సిపాలిటీ సిబ్బంది కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టించి మున్సిపాలిటీ ఆదాయాలకు గండికోడుతూ తప్పుడు మార్గంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో వైరా మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే బదిలీలపై వెళ్లిన అధికారులు కూడా మున్సిపాలిటీలోని ప్రజలు వారి యొక్క అవసరాల కోసం బదిలీ అయిన విషయం తెలియక ఫోన్ల ద్వారా సంప్రదిస్తుంటే పనులు చేసి పెడతామంటూ డబ్బులు వసూలు చేస్తున్నారు... ఇటువంటి విషయాలు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ దృష్టికి ఫోన్లో ప్రజలు వారి వద్ద డబ్బులు తీసుకుని మా పనులు చేయట్లేదు అంటూ తమ గోడును చెప్పుకున్నారు.. వెంటనే ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్పందించి ఎవరైతే చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అటువంటి సిబ్బందిని తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. ప్రజలు వారి అవసరాల కోసం వైరా మున్సిపాలిటీకి నేరుగా వెళ్లి సంబంధిత అధికారుల ద్వారా పనులు చేయించుకోవాలని వైరా పట్టణ ప్రజలకు సూచించారు. అదేవిధంగా ఇంటి నెంబర్ల కోసం కొన్ని ప్రైవేటు సంస్థల వద్దకు ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవడం కొరకు వెళ్తుంటే వారిని సక్రమమైన మార్గంలో ఇంటి నెంబర్లు ఇస్తే మున్సిపాలిటీకి అధిక మొత్తంలో డబ్బులు కట్టాల్సి వస్తుందని .. మేమైతే అంత డబ్బులు మున్సిపాలిటీకి కట్టకుండా నామినల్ ఫీజుతో సరిపుచ్చుతామని మున్సిపాలిటీ కట్టే డబ్బులో సగం డబ్బులు మాకు చెల్లించండి అని భారీ మొత్తంలో చేతివాటం ప్రదర్శిస్తున్న సంగతి కూడా వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కి ఫిర్యాదులు రావడం తో. వీటన్నిటిపై దర్యాప్తు జరిపించాలని వైరా పోలీస్ శాఖ వారికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశించడం జరిగింది. కాబట్టి ఇప్పటికైనా ప్రజలు దళారును మధ్యవర్తులను నమ్మకుండా వారి యొక్క అవసరాలు ఏమైనా ఉంటే నేరుగా వైరా మున్సిపాలిటీ అధికారులు సంప్రదించి వారి యొక్క పనుల విషయంలో ఏదైనా ఇబ్బందులు జరిగితే మున్సిపల్ చైర్మన్ కి , వైస్ చైర్మన్ ని సంబంధిత వార్డు కౌన్సిలర్లకు కి తెలియ

వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం





రూ.4.02 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన..
తెల్దారుపల్లిలో రూ.9 కోట్లతో ప్రగతి పనులు..
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరం న్యూస్)

ఏదులాపురం మున్సిపాలిటీ : ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని తెల్దారుపల్లి నుంచి రాముడు చెరువు మీదుగా ఖమ్మం-కోదాడ రహదారి వరకు రూ.4.02 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెల్దారుపల్లి ప్రాంతంలో ఇప్పటికే రూ.9 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, తాజా రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ ప్రభుత్వం క్రమ పద్ధతిలో నెరవేరుస్తోందని.. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు.

**త్వరలోనే కొత్త ఆసరా పింఛన్లు..**

రాబోయే మంత్రివర్గ సమావేశంలో కొత్త ఆసరా పింఛన్ల మంజూరుపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఇప్పటికే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు సన్నధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నామని వివరించారు. గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బస్సు ఢీకొనడంతో బైక్ పై ఉన్న వ్యక్తి మృతి



చొప్పదండి /కరీంనగర్,మే 21 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద టీఎస్02యూడీ7080 నెంబర్ గల మంచిర్యాల నుండి కరీంనగర్ వస్తున్నటువంటి ఆర్టీసీ హైర్ బస్సు ఎదురుగా వస్తున్న టీఎస్02ఈఎన్5884నెంబర్ గల బైక్ కరీంనగర్ నుండి కిషన్ రావు పేట వెల్గటూర్ మండలం వెళ్తున్నటువంటి బైక్ ను ఢీకొట్టడం ద్వారా సప్ప తిరుపతి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని చొప్పదండి పోలీసులు తెలిపారు.

మృతుడి వివరాల్లోకెళ్తేసప్ప తిరుపతి తండ్రి పేరు రాములు కిషన్ రావు పేట గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిసింది.ఆర్టీసీ బస్ ను , డ్రైవర్ ని పోలీస్ స్టేషన్ కి తరలించామని, మృతదేహం ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని తెలిపారు.కుటుంబ సభ్యులు వచ్చాక వారి పిర్యాదు మేరకు కేస్ నమోదు చేయబడునని చొప్పదండి పోలీసులు తెలిపారు.

## దేశ ప్రజల హృదయాల్లో రాజీవ్ గాంధీ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

- కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు రాజీవ్ గాంధీ జీవితం ఆదర్శం..
- వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21వైరా ( అక్షరం న్యూస్)

వైరా కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి, రింగ్ రోడ్డు సెంటర్‌లోని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువతకు ఆధునిక భారత నిర్మాణ దిశగా దారిచూపిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగ ప్రోత్సాహం, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి ఎన్నో సంస్కరణలకు ఆయన పునాది వేశారని గుర్తు చేశారు. దేశ ప్రజల హృదయాల్లో రాజీవ్ గాంధీ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆయన జీవితం ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ కి నివాళులు అర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో బస్సు ఢీకొనడంతో బైక్ పై ఉన్న వ్యక్తి మృతి



చొప్పదండి /కరీంనగర్,మే 21 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద టీఎస్02యూడీ7080 నెంబర్ గల మంచిర్యాల నుండి కరీంనగర్ వస్తున్నటువంటి ఆర్టీసీ హైర్ బస్సు ఎదురుగా వస్తున్న టీఎస్02ఈఎన్5842 నెంబర్ గల బైక్ కరీంనగర్ నుండి కిషన్ రావు పేట వెల్గటూర్ మండలం వెళ్తున్నటువంటి బైక్ ను ఢీకొట్టడం ద్వారా సప్ప తిరుపతి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని చొప్పదండి పోలీసులు తెలిపారు.మృతుడి వివరాల్లోకెళ్తేసప్ప తిరుపతి తండ్రి పేరు రాములు కిషన్ రావు పేట గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిసింది.ఆర్టీసీ బస్ ను , డ్రైవర్ ని పోలీస్ స్టేషన్ కి తరలించామని, మృతదేహం ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని తెలిపారు.

కుటుంబ సభ్యులు వచ్చాక వారి పిర్యాదు మేరకు కేస్ నమోదు చేయబడునని చొప్పదండి పోలీసులు తెలిపారు.

## అర్బన్ చాలెంజ్ ఫండ్‌లో వరంగల్‌కు రూ.4,674 కోట్లు

**•వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**



జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )మే 21:

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అర్బన్ చాలెంజ్ ఫండ్ (ఖజఫీ) కింద వరంగల్ నగరానికి రూ.4,674 కోట్ల భారీ నిధులు మంజూరైనట్లు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. తెలంగాణకు ఆమోదమైన మూడు ప్రాజెక్టులకు మొత్తం రూ.5,681 కోట్లు కేటాయించగా, అందులో అత్యధిక భాగం వరంగల్‌కే దక్కడం రాష్ట్ర ప్రభుత్వ కృషికి నిదర్శనమని ఎంపీ పేర్కొన్నారు. ఈ నిధులతో నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, వరద నివారణ పనులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులు అమల్లోకి వస్తే వరంగల్ నగర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, ప్రజలకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం వద్ద సమర్థవంతంగా ప్రతిపాదనలు ఉంచి ఈ నిధులు సాధించిందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. పట్టణాభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి ఫలితంగానే వరంగల్‌కు ఈ స్థాయి నిధులు లభించడం జరిగిందన్నారు. ప్రాజెక్టుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 50 శాతం నిధులు సమకూర్చనున్నాయని, మిగతా భాగం హడ్కో రుణాల ద్వారా సమీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత వరంగల్ ఆధునిక నగరంగా రూపుదిద్దుకోనుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**•ప్రభుత్వ మద్దతు ధర కింటాలుకు,3699**



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ మే 21/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని మార్కెట్ కమిటీ యార్డ్ లో గురువారం జొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి, సొసైటీ అ ధ్యక్షుడు ఏగుల నర్సింలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు త్వం జొన్న పంటకు మద్దతు ధర కింటాలు కు 3699 ప్రకటించిందనిఅన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే పంటను విక్రయిం చాలని సూచించారు. కొనుగోలు కేంద్రానికి జొన్నలు తీసుకుని వచ్చే రైతులు తప్పనిస రిగా ముందుగానే రైతు యొక్క ఆధార్ కా ర్డు, బ్యాంకు పాస్ బుక్, పట్టాదార్ పాస్ బు క్ జిరాక్స్ లతో పాటు మండల వ్యవసాయ అధికారి ధ్రువీకరణ పత్రాన్నిఅందజేయాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ విశ్వనాథం,మండల వ్యవసాయ అ ధికారి శోభ, సొసైటీ సభ్యులు, మార్కెట్ క మిటీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధు లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పా ల్గొన్నారు.

## తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

**మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి..**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21తల్లాడ (అక్షరం న్యూస్ )

తల్లాడ పట్టణం నందు కొత్తగూడెం రోడ్డు నందు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత దేశ ప్రధానిగా అత్యుత్తమ సేవలందించి నూతన సంస్కరణలకు ఆద్యుడిగా నిలిచి భారతదేశంలో కమ్యూనికేషన్ విప్లవ పితామహుడు గా ఆధునిక భారతదేశ సృష్టికర్త భారత దేశ సేవలో ప్రాణ త్యాగం చేసిన ధీరోద్దాత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని వారు చేసిన సేవలు గురించి మహా గొప్పగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లారం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి,గోవింద శీను, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, రాయల రాము,

ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా అంజయ్య,తల్లాడ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎస్కే జమాల్,తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధం సంఘాల తదితరులు పాల్గొన్నారు.వా



## రఘునాథపల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 21: దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా మండల కేం ద్రంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు బస్టేషన్ సమీపంలో ప్రజలకు మజ్జిగ పం పిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి. గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, నీలం యువరాజ్, కంచనపల్లి సర్పంచ్ గొంగళ్ల అబ్రహాం, రంగోజు ఈశ్వరయ్య, పర్శ సిద్దేశ్, లోనే రవిందర్, కడారి రవి. ఇబ్రహీం పాష, కడారి చిన్ననాగేష్, యాద రాములు. వడ్లకొండ శివప్రసాద్ తదితర లు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి ఎస్ ఐ. వి.రాజు కు సన్మానం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 21/అక్షరం న్యూస్ : ఎల్లారెడ్డి ఎస్ గా ఇటీవల బాధ్య తలు చేపట్టిన వి. రాజును ఎద మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు బ్రదర్ శ్రీనివాసాచారి గురు వారంమర్యాదపూర్వకంగా కలిశారు.అనం తరం శాలువాతో సన్మానించి పూల బోకే అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్రదర్ పర వారెడ్డి, బ్రదర్ మాణిక్ రావు, బ్రదర్ సంగ మేశ్వర్, బ్రదర్ ఉదయ్ కిరణ్, బ్రదర్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

- భారీగా పెరిగిన సైనిక వ్యయం
- సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు అంచనా



వాషింగ్టన్,మే21: ఇరాన్ పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది. ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ. 2.4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన సుమారు 42 అత్యాధునిక యుద్ధ విమానాలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవ్వడమో లేదా తీవ్రంగా దెబ్బతినడమో జరిగిందని ఈ నివేదిక పేర్కొంది. వర్గీకరణ, కొనసాగుతున్న పోరాట కార్యకలాపాలు, బాధ్యతను గుర్తించడం వంటి పలు కారణాల వల్ల దెబ్బతిన్న లేదా ధ్వంసమైన విమానాల సంఖ్య సవరణకు లోబడి ఉండవచ్చని సిఆర్ ఎస్ తెలిపింది. ధ్వంసమైన లేదా దెబ్బతిన్న వాయుసేన ఆస్తులలో అత్యధికంగా 24 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఒక ఎంక్యూ-4సి ట్రిటాన్ డ్రోన్ ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్ ఫ÷టైర్ జెట్లు, ఒక అత్యాధునిక ఎఫ్-35ఎ లైట్నింగ్ ఎఎ స్టీల్త్ ఫ÷టైర్ జెట్, ఒక ఎ-10 థండర్‌బోల్ట్ గ్రౌండ్-అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్ కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. శత్రువుల దాడిలో ఏడు కెసి-135 స్ట్రాటోట్యాంకర్ రీఫ్యూయలింగ్ విమానాలు, ఒక ఇ-3 సెంట్రీ అవాక్స్ (ఎడబ్ల్యుఎసిఎస్ ), నిఘా విమానం, రెండు ప్రత్యేక ఆపరేషన్ల విమానాలు, ఒక హెచ్‌హెచ్-60డబ్ల్యూ రెస్క్యూ హెలికాప్టర్ దెబ్బతిన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. యుఎస్ కాంగ్రెస్, కమిటీలకు విధానపరమైన, చట్టపరమైన విశ్లేషణను అందించే సిఆర్ ఎస్, రక్షణ శాఖ, యుఎస్ సెంట్రల్ కమాండ్ వార్తా నివేదికలు, ప్రకటనలను పరిశీలించడం ద్వారా ఈ నష్టాలను అంచనా వేసింది. అమెరికా రక్షణ శాఖ ఇప్పటివరకు అధికారికంగా నష్టాల పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, దెబ్బతిన్న యుద్ధ పరికరాల మరమ్మతులు, పునరుద్ధరణ ఖర్చులు ఊహించిన దానికంటే విపరీతంగా పెరిగాయని పెంటగాన్ తాత్కాలిక కాంప్ట్రోలర్ జూల్స్ డబ్ల్యు హర్ట్స్ ఎఎఎ ప్రతినిధుల సభలో అంగీకరించిన సంగతి తెలిసిందే.

## ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా

**ముందు జాగ్రత్తలు ప్రకటించిన కేంద్రం**



న్యూఢిల్లీ,మే21 ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఎబోలా వైరస్ నివారణకు అవసరమైన ముందుజాగ్రత్తలు, ఆరోగ్య సన్నాహాలు, అత్యవసర స్పందన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆఫ్రికా దేశాల్లో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో కేంద్రం అప్రమత్త చర్యలు ప్రారంభించింది. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవుల్లో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్, అనుమానితులను క్వారంటైన్‌లో ఉంచడం, ప్రత్యేక పరీక్షా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై రాష్ట్రాలకు వివరణాత్మక మార్గదర్శకాలు పంపింది. అదేవిధంగా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించింది. గతంలో అంటువ్యాధుల సమయంలో అమలు చేసిన విధానాలను మళ్లీ కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది.ప్రస్తుతం ఆఫ్రికా దేశమైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. అక్కడ అనేక కేసులు నమోదయ్యాయి. కాంగోతో పాటు ఉగాండా, కెన్యా వంటి పొరుగు దేశాలకు కూడా వైరస్ వ్యాపించినట్లు సమాచారం. వందలాది మంది అనుమానిత లక్షణాలతో వైద్య పర్యవేక్షణలో ఉన్నారు.

## భద్రతా మండలిలో మరోమారు పాక్ దుర్నీతి

గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి
నరమేథం చేసే పాక్‌కు మాట్లాడే హక్కులేదని విమర్శలు

న్యూఢిల్లీ,మే21 అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో భారత్‌పై నిందలు మోపేందుకు పాక్ ప్రయత్నించింది. అయితే, భారత్ వీటిని గట్టిగా తిప్పికొట్టింది. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సాయుధ ఘర్షణల్లో పౌరులకు రక్షణ కల్పించే అంశంపై ఐరాసలో బహిరంగ చర్చ జరిగింది. ఈ సందర్భం గా పాక్ ప్రతినిధి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ గట్టిగా తిప్పికొట్టారు. నరమేధ చర్యలకు పాల్పడే దేశం.. భారత అంతర్గత విషయాల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఆరంభంలో అఫ్గానిస్థాన్ పై పాక్ జరిపిన దాడుల గురించి హరీష్ ప్రస్తావించారు. పవిత్ర రంజాన్ మాసంలో కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై జరిగిన దాడిని ప్రపంచం ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ అమానుషమైన హింసాకాండలో 269 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 122 మంది గాయపడినట్లు తెలిపారు. 'చీకట్లో అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుంటూ.. అంతర్జాతీయ చట్టాల గురించి మాట్లాడటం పాక్ కపటత్వానికి నిదర్శనం' అని విమర్శించారు. తన సొంత ప్రజల పైనే బాంబులు వేస్తూ, జాతి నిర్మూలనకు పాల్పడే దేశం ఇలాంటి దురాక్రమణ చర్యలకు పాల్పడటంలో పెద్ద ఆశ్చర్యం కలిగించే విషయం కాదన్నారు.

# రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా ఫ్యూచర్ సిటీ కదిలేనా ?



హైదరాబాద్,మే21 రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ది కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లాగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్‌ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్దంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందిం చాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌళిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచరణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

## విదేశీ పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రధాని మోడీ..

**విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత**



న్యూఢిల్లీ,మే21: ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పె÷-టటె లోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గో÷-డలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపుర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీ చేరికలు..

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



మేడ్చల్ మల్కాజ్గిరి : తెలంగాణ రాష్ట్రంలో పేదలకు జరుగుతున్న అన్యాయాలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నుండి పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు పనగట్ల చక్రపాణి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన మహిళలు, ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో గురువారం టీఆర్పీ పార్టీ లో చేరారు.. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న..ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ఏ సమాజంలోనైనా మహిళలు మేల్కొన్నప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని, మహిళా సైనికురాళ్లతోనే తెలంగాణలో రాజ్యాధికారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పేదలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న తమ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై మహిళలు ఇంత పెద్ద సంఖ్యలో తరలిరావడం కొండంత బలాన్ని ఇస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మహిళా శక్తితోనే పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బంధారపు నరసయ్య గౌడ్ మరియు పనగట్ల చక్రపాణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదలకు, సామాన్యులకు ఎక్కడ అన్యాయం జరిగినా అండగా నిలబడే ఏకైక నాయకుడు తీన్మార్ మల్లన్న అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి మహిళా జిల్లా అధ్యక్షురాలు నీరుడి శాలిని, మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు, జాలిగేకు సౌభాగ్య,మహిళ జిల్లా కార్యదర్శి చందం వనజ మరియు పార్టీలో చేరిన మహిళా నాయకురాలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి: కాంగ్రెస్ పార్టీ నాయ కుల ఘన నివాళులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 21/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మా జీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 35వ వర్ధం తి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయి బాబా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు, ఆయన చిత్రపటానికి పూ లమలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వారు రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా దేశానికిఅందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల ఏఎంసీ చైర్ పర్సన్ రజిత వెంక ట్రాంరెడ్డి,మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కౌన్సిలర్లు, ఏఎంసి డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్, మైనార్టీ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు వివి ధ అనుబంధ కాంగ్రెస్ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## ఇంట్లో చోరీ, బంగారం 2 లక్షల రూపాయ లతో దొంగలు ఫరార్

- బి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ /మే 21/అక్షరం న్యూస్ :నారాయణఖేడ్ మున్సిప ల్ లోని 4వ వార్డు పరిధిలో బుధవారం రా త్రి దొంగతనం జరిగింది. రాంచందర్ తండా వాసి అంగోత్ ప్రవీణ్ నాయక్ లారీ ఓనర్ నారాయణఖేడ్ లో కిరాయి ఉంటూ తన వ్యాపారం చేస్తూ ఉంటాడు ఐతే సొంత గ్రా మంలో దసరా పండుగ చేస్తున్న సందర్భం గా స్వంత ఇంటికి వెళ్లడం జరిగింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పలగొట్టి లోపల ఉన్న బీ రువా పలగొట్టి అందులో ఉన్న బంగారం తోపాటు రెండు లక్షల నగదు ఎత్తుకెళ్లారు ఇట్టి విషయమై కుటుంబ సభ్యుల ఫిర్యా దు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాయిపల్లి డ్యాం నిర్మాణ స్థలాన్ని పరిశీలిం చిన నీటి పారుదల శాఖ ఉన్నతాధికారుల బృందం



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్:మనూర్ /మే 21/అక్షరం న్యూస్ :మనూర్ మండ లం రాయిపల్లి గ్రామంలో సింగూర్ నీటి ని ల్వ కొరకు ప్రతిపాదిత డ్యాం నిర్మాణ ప్రాజె క్టు పనుల్లో కీలక అడుగు పడింది. నారా యణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ యొక్క డ్యాం కొరకు ఎంతో కృషితో వారి సహకారంతో ఉన్నతాధికారు ల బృందం రాయిపల్లి గ్రామంలో పర్యటిం చి, డ్యాం నిర్మాణ స్థలాన్ని క్షేత్రస్థాయిలో క్షు ణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు ప్రాజెక్టు కు సంబంధించిన సాంకేతిక అంశాలు, నీటి నిల్వసామర్థ్యం,భూసేకరణతో పాటు డ్యాం డిజైన్‌పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ప్రాంత రైతాంగానికి, ప్రజలకు సాగు, తాగునీరు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సంజీవ రెడ్డి ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, ఆ యన సూచనల మేరకే ఈ రోజు అత్యున్న త స్థాయి అధికారులు ఇక్కడికి వచ్చి పరి శీలన జరిపారని అధికారులు తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించిన తదుపరి నివేదికలను ప్రభుత్వానికి సమర్పించను న్నట్లు పేర్కొన్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన లో నీటిపారుదల శాఖకు చెందిన పలువు రు ప్రముఖ అధికారులు పాల్గొన్నారు. వా రిలో:రాజమ్మ చీఫ్ ఇంజనీర్,పోచమల్లు సూపరింటెండెంట్ ఇంజనీర్,రఘునాథరా వు సూపరింటెండెంట్ ఇంజనీర్,సుందర్ ఎక్స్యూటివ్ ఇంజనీర్,జలేందర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,విద్యా అసిస్టెంట్ ఇంజనీర్,ప్రకాష్ అసిస్టెంట్ ఇంజనీర్ ఉ న్నారు. పాల్గొన్నస్థానికనాయకులు. డ్యాం నిర్మాణం చేపడితే ఈ ప్రాంతం ఎంతో సస్య శ్యామలం అవుతుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రత్యేక చొరవ తీసుకున్న ఎ మ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని పరిశీలించిన... ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరం న్యూస్)

వైరా: 200 కోట్ల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న వైరా నియోజక వర్గ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాల ను వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ గురువారం పరిశీలించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే రింగ్ రోడ్డు సెంటర్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి వైరాలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కాంగ్రెస్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీ కృష్ణ, వైరా విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులు బొర్రా రాజశేఖర్, పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, మిట్టపల్లి నాగి,పూసలపాడు పిఏసి ఎస్ చైర్మన్ గాలి శ్రీనివాసరావు , ఉంధ్రు శ్యాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏడుకోల పవన్ కుమార్



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ మే 21/అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణ కాంగ్రెస్ కమిటీ టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా పట్టణంలోని నాగార్జున కాలనీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, శ్రమశక్తి అవార్డు 2026 గ్రహీత ఏడుకోల పవన్ కుమార్ నియమితులైనారు. టౌన్ వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏడుకోల పవన్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీలో నాకు పట్టణ ఉపాధ్యక్షుడుగా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర గనులు అండ్ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా నియామకానికి సహకరించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంద తిరుమలరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.

## బాబీ డియోల్ బందర్ మూవీ




బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ . 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.

## సారా టెండూల్కర్‌కు అవమానం



సెలబ్రిటీలను కొందరు ప్రశాంతంగా ఉంచడం లేదు. నిత్యం ఏదో ఒక వివాదం సృష్టిస్తున్నారు. తాజాగా క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ ఫొటోలు, వీడియోలు పోస్టు చేయడం తీవ్ర దుమారం రేపింది. అంతేకాకుండా ఆమె వదినపై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో అతడిపై సారాతోపాటు నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఈ వ్యవహారంపై సారా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసహ్యంగా మాట్లాడుతున్నారని మండిపడుతూ వెంటనే డిలీట్ చేయాలని కోరారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ ముంబైలో నివసిస్తున్నారు. సచిన్ కుమార్తె కావడంతోపాటు ఆమె నిత్యం సోషల్ మీడియాలో తన ఫొటోలు, తనకు సంబంధించిన విశేషాలు పంచుకుంటుండడంతో ఆమెకు అభిమానులు పెరుగుతున్నారు. ఆమె సెలబ్రిటీ స్థాయి గుర్తింపు పొందడంతో ఎక్కడకు వెళ్లినా సారా టెండూల్కర్‌ను చుట్టుముడుతున్నారు. ఈ క్రమంలో ముంబై ఎయిర్‌పోర్టుకు తన వదినతో కలిసి సారా టెండూల్కర్ వెళ్లిన సమయంలో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఫొటోలు, వీడియోలు తీశారు. అవి తీసిన వ్యక్తి సోషల్ మీడియాలో పంచుకుంటూ సారా టెండూల్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమెపై బాడీ షేమింగ్‌కు పాల్పడ్డారు. 'మీరు చాలా అసహ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఇది జర్నలిజం కాదు. మమ్మల్ని ప్రశాం తంగా వదిలేయాలి' అని సారా టెండూల్కర్ విజ్ఞప్తి చేశారు. సారా టెండూల్కర్ స్పందించడంతో వెంటనే ఆ వ్యక్తి వీడియోను సోషల్ మీడియా నుంచి తొలగించారు. పోస్టును తొలగించిన వ్యక్తిని సారా టెండూల్కర్ అంతటితో వదిలేయకుండా.. 'మీ పోస్ట్‌ను డిలీట్ చేసి ఉండొచ్చు. కానీ మీలోని అసహ్యకరమైన ఆలోచనా విధానాన్ని ఏమా త్రం మారదు' అని బుద్ధి చెప్పారు. సచిన్ కుమారుడు అర్జున్ టెండూ ల్కర్‌కు మార్చి 5వ తేదీన సానియా చంధోక్‌తో వివాహమైన విషయం తెలిసిందే. ఎయిర్‌పోర్టులో వదిన సానియాతో కలిసి వెళ్తుండగా సదరు జర్నలిస్టు (పాపరాజీ) వీడియో తీసి పోస్టు చేయడం దుమారం రేపింది. ఇది ఇంతటితో ఆగే అంశం కాదని.. ఆ జర్నలిస్టుపై సారా టెండూల్కర్ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. అతడి నుంచి క్షమాపణ అడగడమే కాకుండా అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తారని సమాచారం. ఇది ఇలా ఉంటే 28 ఏళ్ల సారా టెండూల్కర్ ఇంకా వివాహం చేసుకోలేదు. ప్రస్తుతానికి తండ్రి స్థాపించిన ఫౌండేషన్‌తోపాటు పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఓ కొత్త వ్యాపారం ప్రారంభించిన విషయం తెలిసిందే.

## ప్లేఆఫ్స్ రేసులో రాజస్థాన్ రాయల్స్



ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతున్న సమయంలో రాజస్థాన్ రాయల్స్ ముందడుగు వేసింది. రేసులో కొనసాగాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో రాజస్థాన్ అద్భుతంగా ఆడి లక్నో సూపర్ జియాంట్స్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో ప్లేఆఫ్స్ రేసులో ఇంకా తానున్నానని రాజస్థాన్ ప్రకటించగా.. 9వ ఓటమితో లక్నో పాయింట్ల పట్టికలో తన అట్టడుగు స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ భారీ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.లక్నో విధించిన 221 లక్ష్యాన్ని 7 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ఛేదించింది. బాల క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి భారీ స్కోర్ నమోదు చేశాడు. అర్ధ సెంచరీ వరకు నిలకడగా ఆడి అనంతరం రెచ్చిపోయాడు. బ్యాట్‌తో బీభత్సం సృష్టించి 38 బంతుల్లో 93 పరుగులు చేశాడు. ఏడు ఫోర్లు కొట్టగా.. పది సిక్సర్లతో గ్రౌండ్‌లో ప్రేక్షకులకు పసందైన విందు అందించాడు. ఎక్కడా కూడా తగ్గకుండా ఆడుతూ జట్టు విజయానికి మార్గం వేశాడు. సెంచరీ పూర్తి చేసి ఆటను ముగిస్తాడనుకుంటే కుదరలేదు. కెప్టెన్ యశస్వి జైస్వాల్ 23 బంతుల్లో 43 పరుగులు చేసి సత్తా చాటగా.. ధ్రువ్ జురేల్ మరో అద్భుత ప్రదర్శన చేసి అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. 38 బంతుల్లో 53 పరుగులు చేసి మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదాడు. ప్రిటోరియస్ (7), డొనవన్ ఫెరెరా (16) విజయానికి కావాల్సిన పరుగులు చేశారు. ప్రత్యర్థి ప్లేఆఫ్స్ కలను దెబ్బతీసేందుకు లక్నో సూపర్ జియాంట్స్ బౌలర్లు ఏమాత్రం శ్రమించలేదు. ఆకాశ్ సింగ్, మొహిసిన్ ఖాన్ ఒక్కో వికెట్ పరిమితమవగా.. మిగతా బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జియాంట్స్ నిర్ణీత 20 ఓవర్లకు ఐదు వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలనే కసితో మిచెల్ మార్ష్ అద్భుతంగా ఆడి విధ్వంసం సృష్టించాడు. 57 బంతుల్లో 96 పరుగులు చేసి కొద్దిలో సెంచరీని మిస్సయ్యాడు. 11 ఫోర్లు, ఐదు సిక్సర్లతో దుమ్మురేపాడు. ఏమాత్రం బెరుకు లేకుండా పవర్‌ప్లే నుంచే దూకుడు ప్రారంభించగా.. అతడికి జోష్ ఇంగ్లిష్ జత కలిశాడు. 29 బంతుల్లో ఇంగ్లిష్ 60 పరుగులు చేసి సత్తా చాటాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609